Sisters Day



ఆప్యాయత, అనురాగాల
కలబోత సోదరి ప్రేమ.
కష్టసుఖాలు పంచుకుంటూ
ఆత్మీయ అనుబంధాలతో
పెనవేసుకున్న బంధం అది.
చెరగని బంధాన్ని విశ్వవ్యాప్తం చేసే
సిస్టర్స్ డే నేడు!


ప్రేమ | స్నేహ బంధం

- సెంటర్ స్ప్రెడ్‌లో...

చరిత్రలో తీయనిది, మధుర జ్ఞాపకాలను
మిగిల్చేది స్నేహమే. కష్టానష్టాల్లో వీడని
ఉత్తమోత్తముడే స్నేహితుడు...
నిజమైన హితుడు.
స్నేహబంధాన్ని మరింత
పటిష్టం చేస్తూ జరుపుకునే
ఫ్రెండ్‌షిప్ డే నేడు

Friendship Day





ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

అమరావతి విజయవాడ ★★★★★ ఆదివారం 6 ఆగస్టు 2017 20



పేదలకు వరం

మెగా.. క్రమబద్ధీకరణకు శ్రీకారం

- 25 వేల పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం
- మరో 10 వేలకు పైగా కొత్తగా పట్టాలు
- ఆక్రమణదారుల స్థలాల క్రమబద్ధీకరణకు మినహాయింపులు

మరికొద్ది రోజుల్లో పేద, మధ్య తరగతి వర్గాల కల ఫలించనున్నది. ఇళ్లకు పట్టాలు, స్థలాలకు క్రమబద్ధీకరణ జరగబోతోంది. గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించటంతో పాటు ఆక్రమణదారుల స్థలాలను రెగ్యులరైజ్ చేయటం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టబో తోంది. నగరంలో కొండ ప్రాంత వాసులకు ఇళ్ల పట్టాల క్రమబద్ధీకరణ అన్నది ఎన్ని ప్రభుత్వాలు మారినా రాజకీయ హామీగా మిగిలిపోయింది. నగర ప్రజలకు టీడీపీ ఇచ్చిన హామీలను నెరవేర్చే అంశంపై దృష్టి సారించింది. పాతిక వేల మంది బీ ఫారం పట్టాదారులకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించింది. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలకు న్యాయం జరగనున్నది.

వివరాలు 8లో

అయ్యో.. తల్లీ...!

- క్షేమంగా వస్తుందనుకుంటే శవమై తేలింది
- మరణవార్త విని హతాశులైన తల్లిదండ్రులు


ఎదురు చూపులు నిష్ఫలమయ్యాయి. తమ కూతురు క్షేమంగా తిరిగి వస్తుందని నిరీక్షించిన తల్లిదండ్రులకు డాక్టర్ సూర్యకుమారి తీరని ఆవేదనను మిగిల్చింది. కనిపెంచిన పేగు బంధాన్ని కాదనుకుని .. ఉజ్వల భవిష్యత్తును వదులుకుని ... అనంత లోకాలకు వెళ్లిపోయింది. అయ్యో తల్లీ.. ఎంత పని చేశావు .. ఏమిటి.. మాకీ శిక్ష అంటూ... సూర్యకుమారి తల్లిదండ్రులు చేస్తున్న రోదనలు కంట తడిపెట్టిస్తున్నాయి. 3


డాక్టర్ సూర్యకుమారి (ఫైల్)

పరేషాన్!

- చౌక దుకాణాల డీలర్ల మూకుమ్మడి రాజీనామాలు
- విజయవాడ రెవెన్యూ డివిజన్‌లో 27 మంది రాజీనామా
- కొన్ని నెలలుగా బియ్యం మాత్రమే పంపిణీ 17
- కమీషన్ పడిపోవటంతో కష్టంగా మారిన నిర్వహణ
- రాజీనామా తప్ప మరో దారిలేదంటున్న డీలర్లు





గంటల్లో పరిహారం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : కార్మికులకు చంద్రన్న బీమా పరిహారం చెల్లింపులను ప్రభుత్వం మరింత సరళం చేసింది. ప్రస్తుతం బాధితులకు ఇన్సూరెన్స్ సంస్థలే చెల్లింపులు చేస్తున్నాయి. దీనివల్ల బాధితులకు సకాలంలో చెల్లింపులు అందటం లేదన్న విమర్శలు వస్తుండటంతో ప్రభుత్వం చంద్రన్న బీమాలో కొన్ని మార్పులు చేసింది. తాజా విధానం ప్రకారం లబ్ధిదారులకు నేరుగా ఇక సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ(సెర్ప్) పరిహారం చెల్లిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాజాగా సెర్ప్ కార్యక్రమాలపై జరిపిన సమీక్షలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని సెర్ప్ అధికారులు తెలిపారు. ఇక మీదట బాధితులకు సంబంధించిన డాక్యుమెంట్లు సరిగ్గా ఉంటే ఇన్సూరెన్స్ కంపెనీల ప్రమేయం లేకుండా సెర్ప్ చెల్లింపులు జరుపుతుంది. దీనికోసం ప్రభుత్వం సెర్ప్‌కు కొంత నిధిని కూడా ఇవ్వనున్నట్లు తెలిసింది. చంద్రన్న బీమాలో రిజిస్టరయిన వ్యక్తి మరణించిన తరువాత అతనికి సంబంధించిన రికార్డులన్నీ సక్రమంగా ఉన్నట్లయితే సెర్ప్ నేరుగా ఆ కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించనున్నది. ఇందుకు సంబంధించిన కసరత్తు సెర్ప్‌లో ప్రస్తుతం జరుగుతున్నది... చంద్రన్న బీమాలో అసంఘటిత కార్మికులను రిజిస్టర్ చేయడం కూడా చాలా సులభం. నేరుగా ఆన్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేయించుకోవచ్చు. ఎవరికైనా ఆన్‌లైన్‌పై అవగాహన లేక పోతే పంచాయతీ కార్యదర్శి, గ్రామ సమాఖ్య సభ్యుల వద్ద రిజిస్టర్ చేయించుకోవచ్చు...



- చంద్రన్న బీమా చెల్లింపులు వేగవంతం
- సెర్ఫ్‌కు బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వం
- ఒక్క రూపాయి ప్రీమియం అక్కర్లేదు
- పెద్ద కర్మకు రెండు రోజులు ముందుగానే పరిహారం

ఒక్కరూపాయి ప్రీమియం కట్టక్కర్లేదు....

చంద్రన్న బీమాలో లబ్ధి పొందడానికి అసంఘటిత కార్మికులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించనక్కర్లేదు. గ్రామ సమాఖ్య సభ్యులకు ఖర్చులకు కేవలం రూ. 15 చెల్లిస్తే చాలు, వారే దానికి సం బంధించిన వ్యవహారాలు చూస్తారు. మనిషి సహజమరణం చెందిన, ప్రమాదవశాత్తు ప్రాణం కోల్పోయినా వాటికి సంబంధించిన వివరాలను కూడా గ్రామ సమాఖ్యలే సేకరించి, క్లైమ్‌కోసం సెర్ప్‌కు పంపిస్తారు,

ఆలస్యం నివారణకే...

చంద్రన్నబీమాలో లబ్ధి పొందేందుకు మరణించిన వారి వివరాలను పంపించడంలో ఇక ఏమాత్రం ఆలస్యం జరగడానికి వీల్లేదు. ఖచ్చితంగా నిర్ధారిత సమయంలో వివరాలు పంపించాలని సీఎం ఆదేశించినట్లు తెలిసిందే, ఈమేరకు సెర్ప్ అధికారులు కూడాసంబందిత విభాగాలకు ఉత్తర్వులు జారీ చేశారు. జూన్, జూలై నెలలకు సంబంధించి జరిగిన బీమా చెల్లింపులపై సమీక్ష జరిగినప్పుడు ఆయా విభాగాల నుంచి అందాల్సిన వివరాలు సకాలంలో రావడంలేదని తేలింది. గ్రామ పంచాయతీల నుంచి ఆన్‌లైన్‌లో వివరాలు కేవలం రెండు రోజులలోనే రావాల్సి ఉండగా మూడున్నర రోజులు పడుతున్నట్లు వెల్లడైంది. అలాగే పట్టణ మునిసిపల్ ప్రాంతాల నుంచి రెండు రోజులలోనే వివరాలు పంపించాల్సి ఉండగా నాలుగున్నర రోజులు పడుతున్నట్లు తేలింది.

వైద్య ఆరోగ్య శాఖ నుంచి అంటే ప్రభుత్వ ఆస్పత్రులలో మరణించిన వ్యక్తుల వివరాలు ఆరున్నర రోజులకు గాని రావడం లేదు. మెడికో లీగల్ కేసులు, ప్రమాదాలలో మరణిస్తే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ఒకటిన్నర రోజు తీసుకుంటున్నారు. మరణించిన వ్యక్తికి సంబందించి ఇంక్వెస్ట్ రిపోర్ట్ రెండున్నర రోజులు, పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్‌ను ఏడు రోజులకు పంపిస్తున్నట్లుగా వెల్లడయింది. ఇంత జాప్యం అనేది ఉండకూడదని ప్రభుత్వం సంకల్పించింది. ఏ విభాగం నుంచైనా సరే 48 గంటలలోపే వివరాలు వచ్చేలా సెర్ప్ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఎందుకంత తొందర...

అసంఘటిత కార్మికుల కుటుంబాలు పేదరికంలో మగ్గుతుంటాయి. వారికి చంద్రన్న బీమా ద్వారా వచ్చే లబ్ధి మొత్తాన్ని త్వరగా ఇవ్వాలి. నిబంధనల మేరకు ఇవ్వాల్సిన మొత్తాన్ని మృతుడి పెద్దకర్మకు రెండు రోజుల ముందే చెల్లించాలన్నది తాజా నిర్ణయం. డాక్యుమెంట్లు క్లియర్‌గా ఉంటే ఇక ఎవరి ప్రమేయం లేకుండానే సెర్ఫ్ డబ్బు మొత్తాన్ని అందచేస్తుంది. నేరుగా లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్‌లో డబ్బు పడిపోతుంది.

బీమాలో ప్రభుత్వ వాటానే ఎక్కువ

చంద్రన్నబీమా సొమ్ములో ప్రభుత్వవాటానే అత్యధికం. అసంఘటిత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం అమ్ ఆద్మీ బీమా యోజనను అమలు చేస్తున్నది. ఇందులో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి బీమా వర్తిస్తుంది. చంద్రన్నబీమాలో 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు వరకు బీమా వర్తిస్తుంది. చంద్రన్నబీమాలో ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తికి ఎల్ఐసీ రూ 75,000 ఇస్తుంది. ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఇతోధికంగా ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఒరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీతో భాగస్వామ్యం కలిసి మిగతా రూ 4.25లక్షలు కూడా చేర్చి మొత్తంగా ఐదులక్షల రూపాయలను చెల్లిస్తున్నారు. ఒరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రభుత్వం డబ్బు చెల్లిస్తుంది.

బీమా మొత్తం చెల్లింపులో నాలుగో స్థానంలో కృష్ణా జిల్లా...


గత ఏడాది అక్టోబర్ నుంచి అసంఘటిత రంగ కార్మికులకు చంద్రన్నబీమా అమలవుతున్నది. అప్పటి నుంచి ఈ నెల నాలుగో తేదీ వరకు ఆయా జిల్లాల్లో జరిగిన క్లైముల పరిష్కారం పరిశీలిస్తే కృష్ణా జిలా నాలుగో స్థానంలో ఉంది. అక్టోబరు నుంచి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 59,252 సాధారణ క్లైములు, 7677 ప్రమాదానికి సంబంధించిన క్లైములు వచ్చాయి. వీటిలో ఎల్ఐసీ ద్వారా సాధారణ కేసులలో 53,775, ప్రమాదానికి సంబంధించిన కేసులలో క్లైములు 3771 పరిష్కారమయ్యాయి. ఒరియంటల్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాదానికి సంబంధించిన క్లైములు 4529 పరిష్కారమయ్యాయి. టోటల్‌గా రూ 382.85 కోట్లమేరకు చెల్లింపులు జరిగాయి. చెల్లింపులలో రాష్ట్ర సగటు 67.04 శాతంగా ఉంది.

క్లైముల పరిష్కారంలో విజయనగరం, అనంతపురం, చిత్తూరు, కృష్ణాజిల్లాలు 85 శాతానికిపైగా చెల్లింపులు చేసి నాలుగో స్థానంలో నిలిచాయి. కడప, శ్రీకాకుళం 86 శాతానికిపైగా క్లైములు పరిష్కరించి మూడో స్థానంలో ఉండగా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, కర్నూలు జిల్లాలు 87 శాతం మేరకు క్లైములు పరిష్కరించి రెండో స్థానంలో నిలిచాయి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు అన్ని జిల్లాలకంటే ఎక్కువగా 88 శాతం మేరకు క్లైములు పరిష్కరించి మొదటి స్థానంలో నిలిచాయి.

జిల్లా సమాఖ్య కాల్ సెంటర్‌ను వినియోగించు కోవడంలోనూ నాలుగో స్థానమే...

గ్రామాలలో లబ్ధిదారులకు సహాయపడేందుకు బీమా మిత్రలు ప్రతి మండలానికి ఇద్దరు ఉన్నారు...సెర్ఫ్ కాల్ సెంటర్ 155214కు లబ్ధిదారులు ఫోన్ చేసి చెబితే బీమా మిత్రలు స్పందిస్తారు. అక్టోబర్ నుంచి ఈ నెల నాలుగో తేదీ వరకు కాల్‌సెంటర్ సేవలను వినియోగించుకుని 68,558 మంది తమ క్లైములును నమోదు చేసుకున్నారు. వీటిలో 1580 క్లైములు తిరస్కరణకు గురయ్యాయి. వీటిలో డిజేబులిటీ క్లైములు 252 ఉన్నాయి. కాల్‌సెంటర్‌కు కాల్ వచ్చిన రోజునే 46,667 రిజిస్టర్ అయ్యాయి. అంత్యక్రియలకు అప్పటికప్పుడే రూ. 5000 చొప్పున 38,760 క్లైములకు చెల్లించారు. ఏడు రోజులలో క్లైములను అప్‌లోడ్ చేయడంలో కృష్ణా జిల్లా నాలుగో స్థానంలో ఉంది. ఈ జిల్లాలో కేవలం 59.2 మేరకే అప్‌లోడు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా మాత్రం 83.68 శాతం మేరకు అప్‌లోడు చేసి టాప్‌లో నిలిచింది. అన్ని జిల్లాలకంటే తక్కువగా కర్నూలు జిల్లాలో కేవలం 42.44 శాతమే ఆప్‌లోడు అయ్యాయి. అప్‌లోడు చేయడంలో రాష్ట్ర సగటు 61.92 శాతంగా ఉంది.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 5వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను ఆదివారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

కన్నవారికి శోకం

- అదృశ్యమైన డాక్టర్ సూర్యకుమారి మృతదేహం రైవస్ కాల్వలో లభ్యం
- కొత్త మలుపులు తిరగనున్న కేసు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

సంచలనం సృష్టించిన డాక్టర్ సూర్యకుమారి అదృశ్యం కేసు విషాదంగా ముగిసింది. తమ కుమార్తె అదృశ్యంలో విద్యాసాగర్ హస్తం ఉందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తూనే ఉన్నారు. అయితే విద్యాసాగర్‌ను పోలీసులు విడిచిపెట్టిన మరుసటి రోజే డాక్టర్ సూర్యకుమారి మృతదేహం రైవస్ కాల్వలో లభ్యం కావటంతో పోలీసులు వెంటనే విద్యాసాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారం రోజులుగా మిస్టరీగా మారిన డాక్టర్ సూర్యకుమారి అదృశ్యం కేసు... ఆమె మరణంతో ఎలాంటి కొత్త మలుపులు తిరగబోతుందన్నది చర్చనీయాంశంగా మారుతోంది. సూర్యకుమారిని డాక్టర్‌ను చేయాలన్న కోరికతో ఆమె తల్లిదండ్రులు ఎంబీబీఎస్ చదివించారు. కొంత కాలంగా సూర్యకుమారి ముసునూరులో సేవలందిస్తున్నారు. తమ కుమార్తె ఉజ్వల భవిష్యత్తు కోసం వారం రోజుల్లో ఢిల్లీ తీసు కెళ్లాలని భావించిన ఆమె తల్లిదండ్రులు విజయకుమార్, మేరీలకు సూర్యకుమారి అదృశ్యం తీవ్ర మనోవేదనను కలుగజేసింది. సూర్యకుమారి అదృశ్యానికి ముందు తనకు పరిచయం ఉన్న విద్యాసాగర్ ఇంటికి వెళ్లింది. ఆ తర్వాత బెంగళూరు వెళుతుందని చెప్పిందని, ఇంట్లో ఫోన్ మరిచి పోయిందంటూ ఆమె తల్లిదండ్రులకు విద్యాసాగర్ ఫోన్ ఇచ్చాడు. దీంతో విద్యాసాగర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా తనకు సూర్యకుమారితో స్నేహం మాత్రమే ఉందని చెప్పారు. అయితే విద్యాసాగర్ భార్య మాత్రం గతంలో పెద్దల సమక్షంలో పంచాయితీ జరిగిందని చెప్పటంతో సూర్యకుమారి, విద్యాసాగర్‌ల మధ్య ఎలాంటి సంబంధం ఉందన్నది తెలియాల్సి ఉంది. గతంలో జరిగిన పంచాయితీపై విద్యాసాగర్‌ను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఆ వివరాలు తర్వాత చెబు తానని దాటవేశాడు. దీంతో ఈ కేసు వెనుక చిక్కుముడి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. తమ కుమార్తె అదృశ్యం అయిన తర్వాత క్షేమంగా తిరిగి ఇంటికి వస్తుందని సూర్యకుమారి తల్లిదండ్రులు భావించారు. ఏటీఎం కార్డు, దుస్తులు, బంగారం, పుస్తకాలన్నీ ఇంట్లోనే ఉండటంతో.. ఎక్కడికి వెళ్లే పరిస్థితి ఉండదని, తిరిగి ఇంటికి వస్తుందని భావించారు. కుమార్తె అదృశ్యం అయినప్పటి నుంచి ఆమె తల్లిదండ్రులు నిద్రాహారాలు మాని ఎదురు చూశారు. రైవస్ కాల్వలో దాదాపుగా కుళ్లిన శరీరంతో మృత దేహం లభించింది. మృతదేహాన్ని ఆదివారం స్వగ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం.



డాక్టర్ సూర్యకుమారి ఇంటి వద్ద నెలకొన్న విషాదం



సూర్యకుమారి మృతదేహం

విద్యాసాగర్‌తో సంబంధమే కారణం

జాయింట్ సీపీ

విజయవాడ: డాక్టర్ సూర్యకుమారి మృతికి కారణం విద్యాసాగర్‌తో ఉన్న సంబంధమేనని భావిస్తున్నామని జాయింట్ పోలీస్ కమిషనర్ రమణ కుమార్ చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగు రోజులుగా సూర్యకుమారి ఆచూకీ కోసం తీవ్రంగా గాలించామన్నారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సూర్యకుమారి ద్విచక్ర వాహనం రైవస్ కాలువ వద్ద లభించడంతో అప్పటి వరకు తమకు ఉన్న అనుమానాలు బలపడ్డాయని చెప్పారు. గత ఏడేళ్లుగా విద్యాసాగర్, సూర్య కుమారి మధ్య ఉన్న అనుబంధంపై సమాచారాన్ని సేకరించనున్నట్లు తెలిపారు.

సీసీ ఫుటేజీలో ఎక్కడికి వెళ్లిందో తెలియలేదా?

సూర్యకుమారి చివరిసారిగా విద్యాసాగర్ ఇంటికి వెళ్లినట్లు సీసీ ఫుటేజీలో తేలింది. ఆ తర్వాత ఆమె అక్కడ నుంచి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లిం ది. సీసీ ఫుటేజీల ఆధారంగా ఆమె ద్విచక్ర వాహనంపై ఎక్కడికి వెళ్లింది ? అన్న కోణంలో దర్యాప్తు చేయాల్సి ఉంది. నాలుగు రోజులకు కూడా పోలీసులు తెలుసుకో లేక పోవటం ఆలోచన రేకెత్తిస్తోంది. పెద్ద పెద్ద కేసులను కూడా సీసీ కెమెరాల ఫుటేజీతో ఛేదించిన సందర్భాలు ఉన్నాయి. ఈ కేసు వివరాలను పోలీసులు అత్యంత గోప్యంగా ఉంచడంపై కూడా అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

విద్యుదాఘాతంతో టిప్పర్ డ్రైవర్ మృతి



దగ్ధమవుతున్న టిప్పర్



మృతి చెందిన డ్రైవర్ వెంకటేశ్వరరావు

జి.కొండూరు: ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు టిప్పర్‌కు తగిలి మంటలు వ్యాపించి అందులో ఉన్న డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని కొత్తూరు గొల్లగూడెంలో మునగపాడు రోడ్డు వెంట ఉన్న ఓరియల్ వెంచర్‌లో శనివారం జరిగింది. కంచికచర్లకు చెందిన కూరపాటి వెంకటేశ్వరరావు (37) టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇబ్రహీంపట్నం మండలం దొనబండ నుంచి గ్రావెల్ లోడుతో ఇక్కడున్న రియల్ వెంచర్‌లో అన్‌లోడు చేసేందుకు వచ్చాడు. వెంచర్‌లో నుంచి పొలాలకు వెళ్లే విద్యుత్ వైర్లు ఉన్నాయి. వాటిని డ్రైవర్ గమనించకుండా గ్రావెల్ అన్‌లోడ్ చేసేందుకు ప్రయత్నించాడు. టిప్పర్‌కు విద్యుత్ వైర్లు తగలడంతో అందులో ఉన్న వెంకటేశ్వరరావు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి ఎస్సై డి.రాజేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీకి కౌంట్‌డౌన్ మొదలు: వైసీపీ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

టీడీపీకి కౌంట్‌డౌన్ మొదలయిందని వైసీపీ అధికార ప్రతినిధి వెలంపల్లి శ్రీనివాస్, వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి ఓటమి ఖాయమని భావించి రెండు రోజుల నుంచి టీడీపీ నేతలు జగన్‌పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ వేసిన ప్రశ్నలకు సూటిగా సమాధానాలు చెప్పలేక ఎదురుదాడికి దిగుతున్నారని పేర్కొన్నారు. నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో 600 హామీలిచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు ఆరు హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. అసెంబ్లీలో గతంలో పాతరేస్తామని, అంతు చూస్తామని టీడీపీ ఎమ్మెల్యేలు మాట్లాడిన భాష మర్చిపోయారా అని ప్రశ్నించారు. మీ పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చి జగన్‌ను తిట్టిస్తారా? అంటూ చంద్రబాబును ప్రశ్నించారు. చివరకు బీకాంలో ఫిజిక్స్ చదివిన వ్యక్తి కూడా జగన్‌ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు.



ప్రదర్శన చేస్తున్న టీడీపీ నాయకులు

అశాంతిని సృష్టించేందుకు జగన్ ప్రయత్నం

విజయవాడ సెంట్రల్: ప్రజల్ని రెచ్చగొట్టడం ద్వారా ప్రతిపక్ష నేత జగన్ రాష్ట్రంలో అశాంతిని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని టీడీపీ అర్బన్ అధ్యక్షుడు బుద్దా వెంకన్న అన్నారు. నంద్యాల ఎన్నికల సభలో ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఇష్టారాజ్యంగా మాట్లాడిన జగన్ వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం లెనిన్ సెంటర్ నుంచి మహాత్మాగాంధీ రోడ్డులోని రాఘవయ్య పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తాతల నాటి నుంచి ఫ్యాక్షన్ రాజకీయాలకు అలవాటు పడిన వైఎస్ కుటుంబం రాష్ట్రాన్ని సర్వనాశనం చేయ డానికి కుట్రలు చేస్తోందన్నారు. జగన్ పోకడలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, నంద్యాల ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలు మాని ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయాలు నడపాలని, ప్రజల్లో అభివృద్ధి నిరోధకులుగా మిగలవద్దని హితవు పలికారు. అనుబంధ సంఘాల అర్బన్ అధ్యక్షుడు కోగంటి రామారావు మాట్లాడుతూ జగన్‌కు అధికారం దక్కలేదన్న అక్కసుతో పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందన్న విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలని, మరోమారు పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ప్రజాస్వామ్యయుతంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తెలుగు యువత అర్బన్ అధ్యక్షుడు కాట్రగడ్డ శ్రీను, తెలుగు మహిళ అర్బన్ అధ్యక్షురాలు తాడి శకుంతల, తెలుగు యువత ఉపాధ్యక్షుడు బెజవాడ నజీర్, కళ్ళే నాగేశ్వరరావు, నెల్లిబండ్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



అంబికా కృష్ణను సత్కరిస్తున్న ఆర్యవైశ్య మహిళలు

మహిళలు ప్రథమ స్థానంలో ఉంటేనే అభివృద్ధి

వన్‌టౌన్: అన్ని రంగాల్లో మహిళలు ప్రథమ స్థానంలో ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతారని అంతర్జాతీయ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు టి.రామకృష్ణ అన్నారు. పాతబస్తీలోని వాసవి కన్యకా పరమేశ్వరి భవన్‌లో శనివారం వరల్డ్ ఆర్యవైశ్య మహిళ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళలందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి పనిచేయాలని అన్నారు. ఆర్యవైశ్యుల్లో పేద మహిళలను ఆదుకుని, వారిని సంఘంలో చేర్పించాలన్నారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో పేద వారిని ఆదుకునేందుకు ఆర్యవైశ్య సంఘం అనుబంధంగా ఉన్న శాఖలు పనిచేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్యవైశ్యులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. ఆర్యవైశ్య మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సాయి సునీత, సంఘం నాయకులు కె.జయశ్రీ, ఎం.లక్ష్మీకుమారి, ఆర్యవైశ్య సంఘం నాయకులు డి.వెంకటేశ్వర్లు, దరిశి వాసు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపూడిలో ఆనంద ఆదివారం నేడు

గొల్లపూడి: స్థానిక వన్‌సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం ఉదయం హ్యాపీ సండే నిర్వహించనున్నట్లు కార్యదర్శి జి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని, గెలుపొందిన మహిళలకు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర:
నక్షత్రం

మీ ఇంటికి-మీ భూమిని సద్వినియోగం చేసుకోవాలి



సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ సుధారాణి

జి.కొండూరు: మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభలను రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.సుధారాణి పేర్కొన్నారు. మండలంలోని పినపాక గ్రామంలో శనివారం మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 10 మంది రైతులు పలు సమస్యలపై అర్జీలు అందించారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గరికపాటి స్వామిదాసు, వేములకొండ వెంకటేశ్వరరావు, వాగదాని జమలయ్య, హౌసింగ్ ఏఈ కుమార్, వీఆర్వో సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

28 మంది దరఖాస్తు

రెడ్డిగూడెం: మండలంలోని పాతనాగులూరు గ్రామంలో రెవెన్యూ అధికారులు మీ ఇంటికి-మీ భూమి గ్రామసభ నిర్వహించారు. భూ సమస్యలు పరిష్కారం కోరుతూ 28 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె డేవిడ్‌రాజు, ఆర్ఐ కరీముల్లా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చురుగ్గా శ్మశానవాటిక అభివృద్ధి పనులు



పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ వెంకటేశ్వరరావు

జి.కొండూరు: మండలంలోని గంగనేనిపాలెంలో హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఉపాధి నిధులు రూ.6.25 లక్షలతో శ్మశానవాటికలో అభివృద్ధి పనుల్ని గత వారం సర్పంచ్ మంగలంపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. విశ్రాంతి భవనానికి పునాది నిర్మాణం పూర్తి చేసి, కాంక్రీట్ వేశారు. శ్మశానవాటిక ఎదుట ఆర్చ్ నిర్మాణంకు పునాదులు తీస్తున్నారు. మరో పక్క దహన సంస్కారాల కోసం ప్లాట్‌ఫాం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. శ్మశానవాటికల అభివృద్ధికి ప్రభుత్వం నిధులివ్వడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు.

జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



మైలవరంలో జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన నాయకులు

మైలవరం: వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్రపటానికి స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శనివారం వైసీపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. టీడీపీ నాయకులు జగన్ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ నాయకులు జగన్ కటౌట్‌కు క్షీరాభిషేకం చేసి జగన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పామర్తి శ్రీను, అప్పిడి, కోట, శీలం బ్రదర్స్, ప్రతాపరెడ్డి, జొన్నల, సర్నాల, చలపతి పాల్గొన్నారు.

ఐదు నెలలుగా.. అదే నిర్లక్ష్యం

- కేజీవై రోడ్డులో కల్వర్టు కూలి ఐదు నెలలు
- అప్పటి నుంచి పట్టించుకోని అధికారులు
- కల్వర్టులోకి దూసుకుపోతున్న ద్విచక్ర వాహనాలు



ఐదు నెలల క్రితం కూలిన కల్వర్టు

జి.కొండూరు: కల్వర్టు కూలి ఐదు నెలలు గడిచినా స్పందించకపోవడంతో, ఆర్ అండ్ బీ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వాహన చోదకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కందులపాడు-గంగినేనిపాలెం-ఎర్రుపాలెం(కేజీవై) రోడ్డులో గంగినేనిపాలెం గ్రామం ఊరి చివర ఉన్న కల్వర్టు నిట్టనిలువునా కూలిపోయి ఐదు మాసాలవుతోంది. ఆ రోజు కల్వర్టులో కూలింది లారీ కాబట్టి పెద్ద ప్రమాదం తప్పింది. అదే ఏ పాఠశాల బస్సో, ఆర్టీసీ బస్సో అయితే పరస్థితి మరోలా ఉండేది. అప్పట్లో కల్వర్టులో ఇరుక్కుపోయిన లారీని బయటకు తీసేందుకు సైతం ఆర్అండ్‌బీ అధికారులు ఘటన ప్రదేశానికి రాలేదు. ఆ రోజు వావాన రాకపోకలు నిలిచిపోవడంతో సర్పంచ్ మంగలంపాటి వెంకటేశ్వరరావు తన సొంత నిధులు రూ.10 వేలతో రోడ్డు పక్కనే ఉన్న ఓ రైతు పొలంలో నుంచి తాత్కాలిక దారిని ఏర్పాటు చేశారు. అప్పట్నుంచి ఇప్పటి వరకు అదే దారిలో నిత్యం వాహన రాకపోకలు సాగుతున్నాయి. వర్షాలు కురిస్తే చాలు తాత్కాలిక రోడ్డు బురదమయంగా మారిపోతోంది. అయితే గత వారం రహదారి గురించి అవగాహన లేక ఓ వ్యక్తి మోటార్ బైక్‌తో సహా కల్వర్టులో పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. అయినా అధికారుల్లో చలనం లేదు. కల్వర్టును పున:నిర్మించడం లేదు. కనీసం కూలిన కల్వర్టు వద్ద హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కల్వర్టును పున:నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

చాలా ఇబ్బందులు పడుతున్నాం



వర్షం కురిస్తే కల్వర్టు పక్కన ఉన్న తాత్కాలిక రహదారిపై రాకపోకలు సాగించలేక చాలా ఇబ్బంది పడుతున్నాం. ఐదు మాసాలైనా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. రోడ్డు గురించి తెలియని వారు నేరుగా కల్వర్టులో పడిపోతున్నారు. వెంటనే కల్వర్టును పున:నిర్మించాలి.

- సంగీత జయరాజు, గంగినేనిపాలెం

క్రమశిక్షణతో.. ఉన్నత స్థాయికి



మాట్లాడుతున్న వికాస్ విద్యా సంస్థల అధినేత నర్శిరెడ్డి

రెడ్డిగూడెం: విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలతో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని వికాస్ విద్యాసంస్థల అధినేత నర్శిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వికాస్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా మంచి నడవడికతో ఉన్నత స్థితిని పొందాలని ఆయన అన్నారు. అనంతరం పాఠశాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధాకారపు శ్రీనివాసరావు, గీతాంజలి ప్రిన్సిపాల్ మల్లిఖార్జునరెడ్డి పాల్గొన్నారు.

సన్మానం



దక్షిణ భారతదేశ ప్రభుత్వేతర సంస్థల జిల్లా ప్రధాన కార్యదర్శి కోయ సుధను స్థానిక అమరావతి మహి ళా మండలి సభ్యులు శనివారం ఘనంగా సత్కరించారు. స్థానిక ఎస్ఎస్‌కే హైస్కూల్లో జరిగిన సన్మానంలో అ మరావతి మహిళా మండలి సభ్యులు రాజేశ్వరీ, రత్నకుమారి, రత్నశ్రీ, సునీత, మల్లేశ్వరీ, త్రిపుర, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

- మైలవరం

చంద్రబాబుకు జగన్ క్షమాపణ చెప్పాలి



జాతీయ రహదారిపై జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

జి.కొండూరు: జగన్ చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జగన్ దిష్టిబొమ్మను మండలం కేంద్రమైన జి.కొండూరులో 30వ జాతీయ రహదారిపై శనివారం టీడీపీ నేతలు దహనం చేశారు. అనంతరం టీడీపీ నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రిని నడి రోడ్డు మీద కాల్చి చంపండని వ్యాఖ్యానించడమంటే జగన్ ఐదు కోట్ల మంది ప్రజల్ని అవమానించడమే అవుతుందన్నారు. బహిరంగ సభలో ఉన్నామన్న ఇంగితాన్ని మరిచి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు సభ్య సామాజం సిగ్గుపడేలా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఉయ్యూరు వెంకటనరసింహారావు, కొల్లి నాగేశ్వరరావు, మంగలంపాటి వెంకటేశ్వరరావు, జువ్వా రామకృష్ణ, మరీదు వెంకటేశ్వరరావు, లంక రామకృష్ణ, యరమల సంజీవరెడ్డి, జి.జైపాల్, పటాపంచల నరసింహారావు, మరీదు నరసింహారావు, ఎం.కోటిబాబు, మంచినీళ్ల రాజశేఖర్, బాధినేని సీతారామరాజు, పావులూరి, గుజ్జర్లపూడి పాల్గొన్నారు.

కొండపల్లి రైల్వేస్టేషన్ సెంటర్లో..

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ టీడీపీ నాయకులు శనివారం రైల్వే స్టేషన్ సెంటర్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు, భయ్యా రామోజీ, చట్టుకుదురు వాసు, కూరేటి చక్రవర్తి, ఎం.ఎ.హైదర్, చల్లా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కొండపల్లి రైల్వేస్టేషన్ సెంటర్‌లో జగన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

ఆంధ్రజ్యోతి
మైలవరం
5
విజయవాడ, ఆదివారం 6 ఆగస్టు, 2017
మైలవరం । జి.కొండూరు । రెడ్డిగూడెం । ఇబ్రహీంపట్నం । విజయవాడ రూరల్

ఎంపీటీసీ సభ్యుల గౌరవ వేతనాలు విడుదల

విజయవాడ రూరల్: జిల్లాలోని ఎంపీటీసీ సభ్యులకు ప్రతి నెలా చెల్లించే గౌరవ వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది. గన్నవరం, మైలవరం నియోజకవర్గాలలోని గన్నవరం మండలానికి రూ.2.09 లక్షలు, బాపులపాడుకు రూ.1.94 లక్షలు, ఉంగుటూరు రూ.1.40 లక్షలు, విజయవాడ రూరల్ రూ.3.16 లక్షలు, ఇబ్రహీంపట్నంకు రూ.2.40 లక్షలు, జి.కొండూరుకు రూ.1.40 లక్షలు, మైలవరంకు రూ.1.63 లక్షలు, రెడ్డిగూడెంకు రూ.1.17 లక్షలను మొదటి విడత కింద ప్రభుత్వం విడుదల చేసింది.

అయ్యో.. తారకరామా..!

- మైలవరం తారకరామానగర్‌లో అధ్వానంగా రోడ్లు
- బురదమయంగా మారిన వైనం
- పట్టించుకోని అధికారులు


తారకరామానగర్‌లో అధ్వానంగా ఉన్న రోడ్డు

మైలవరం: స్థానిక తారకరామానగర్(దేవునిచెరువు)లో రహదారులు అధ్వానంగా తయారవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చినుకు పడితే చాలు రోడ్లన్నీ నడిచేందుకు వీలులేకుండా తయారవుతున్నాయి. దీంతో మట్టి, బురద రోడ్లపై పిల్లలు, పెద్దల నడక నాట్యంగా మారుతోంది. మూడు దశాబ్దాల క్రితం దేవుడుచెరువును ఇండ్ల స్థలాలుగా మార్చి పేదలకు పట్టాలిచ్చారు. అనంతరం 28 రోడ్లను ఏర్పాటు చేసి రెండేళ్ల క్రితం రోడ్లపై మట్టి, గ్రావెల్ పర్చారు. మట్టి ఎత్తుగా పోయడంతో వర్షపునీరు కాలువల నుంచి బయటకు వెళ్లే అవకాశం లేకుండాపోయింది. దీంతో వర్షాకాలం స్థానికులు మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇటు మురుగునీరు పారక, అటు మట్టి రోడ్లు బురదగా మారడంతో ప్రతి ఏడాది తిప్పలు తప్పడం లేదు. వాహనాలయితే బురదలో కురుకుపోయి ముందుకు కదిలే పరిస్థితి లేదు. రహదారులపై పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని తారకరామానగర్ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షకాలంలో రహదారులు బురదమయం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


బురదమయంగా రహదారి

ప్రతిపాదనలు పంపించాం



గ్రావెల్‌కు ప్రతిపాదనలు పంపాం. తారకరామానగర్ రహదారులకు కొన్నింటికి ఇప్పటికే గ్రావెల్ పరిచాం. మిగతా వాటికి గ్రావెల్ వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాం.

- ఎండీ రఫీ, కార్యదర్శి

మా గోడు వినే నాథుడే లేడు



తారకరామానగర్ పేదల గోడు వినే నాథుడే కరవయ్యాడు. వర్షాకాలంలో బురదలో నడవలేక అష్టకష్టాలు పడుతున్నాం. రహదారిపై మట్టి తొలగించి గ్రావెల్‌పర్చాలని పాలకులు, అధికారులను కోరుతున్నాం.

- శివనాగరాజు, స్థానికుడు

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ఎన్నికపై హర్షం


ఇబ్రహీంపట్నంలో స్వీట్లు పంచుతున్న బీజేపీ నాయకులు

ఇబ్రహీంపట్నం: ఉప రాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఎన్నిక కావటంపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా వెంకయ్యనాయుడు శనివారం జరిగిన ఓట్ల లెక్కింపులో విజయం సాధించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేగళ్ల రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలకు రింగ్ సెంటర్‌లో మిఠాయిలు పంచిపెట్టారు. రఘునాథరెడ్డి మాట్లాడుతూ సామన్య రైతు కుటుంబంలో జన్మించిన వెంకయ్యనాయుడు ఆ స్థాయికి చేరడం తెలుగు వారందరికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అద్దేపల్లి ఆంజనేయులు, మజ్దూర్ మోర్చా కార్యదర్శి పిల్లి నరేష్, పార్టీ నాయకులు యుగంధర్, అజయ్ కుమార్, నాదేండ్ల మురళీధరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గొల్లపూడి: స్థానిక ఇండియన్ స్ప్రింగ్ విద్యార్థులు, రోటరీ క్లబ్ ఆఫ్ గొల్లపూడి సంయుక్తంగా శనివారం రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్కూలు ఆవరణ నుంచి వన్‌సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. వన్‌సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సుమారు 600 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని రోడ్డు భద్రత గురించి నినాదాలు చేసారు. కార్యక్రమంలో స్కూల్ జాయింట్ సెక్రటరీ కొమ్మారెడ్డి చైతన్య, ప్రిన్సిపాల్ పద్మావతి, ఇన్‌చార్జి వాణి, రోటరీ క్లబ్ ఆఫ్ గొల్లపూడి అధ్యక్షుడు దనేకుల చౌదరి, వేమూరి సుధీర్, కె.రాజేష్, రత్నబాబు, దామోదర్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

- నియోజకవర్గానికి రూ.11కోట్లు సీఆర్‌డీఏ నిధులు మంజూరు
- ఇబ్రహీంపట్నం నోవా కళాశాలలో 30 కంపెనీలతో జాబ్ మేళా
- నియోజవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి ఉమా


సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉమా

జి.కొండూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లాలని మంత్రి దేవినేని ఉమా నేతలకు, కార్యకర్తలకు సూచించారు. విజయవాడ జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం నియోజవర్గ సమన్వయ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్‌డీఏ ద్వారా సుమారు రూ.11 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ డ్రెయినేజీ పనులకు రూ.2.38 కోట్లు, గుంటుపల్లికి రూ.2.70 కోట్లు, గొల్లపూడికి రూ.5.92 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 23న ఇబ్రహీంపట్నం నోవా కళాశాల ఆవరణలో సుమారు 30 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఇబ్రహీంపట్నంలో షాదీఖానా విషయంపై సభ్యులు ఆయన దృష్టికి తీసుకురావడంతో సీఆర్‌డీఏ డైరెక్టర్ రాముడుతో మాట్లాడి వెంటనే చర్యలు తీసకోవాలని, కొండపల్లి ఖిల్లాకు ఇరువైపులా ట్రీ గార్డులతో పాటు ఆ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. రెడ్డిగూడెంలో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేస్తారన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బెల్టుషాపులు ఉంటే వెంటనే అధికారులకు తెలియచేసి వాటిని మూసేయించాలన్నారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై రాళ్ల దాడి హేయం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కిరణ్

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): గుజరాత్‌లో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీపై రాళ్ల దాడికి దిగటం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొర్రా కిరణ్ పేర్కొన్నారు. కొండపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాహుల్‌పై రాళ్ల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన పార్టీకి ఉపాధ్యక్షుడిగా ఉన్న అగ్రనేతపై బీజేపీ శ్రేణులు ఇలాంటి దాడులను ప్రోత్రహించటం సిగ్గుచేటన్నారు. డీసీసీ ఉపాధ్యక్షుడు పోతురాజు ఏసుదాసు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నేతలకు రక్షణ కరువైతే సామన్య ప్రజల గతి ఏమౌతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్, కరుకుమల్లి శ్రీనివాసరావు, జిలాని పాల్గొన్నారు.

జగన్ ఫ్యాక్షన్ నైజం బట్టబయలు

- తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరెడ్డి

రెడ్డిగూడెం: ప్రతిపక్ష నాయకుడు జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదని వ్యాఖ్యానించడంతో ఆయనలో ఉన్న ఫ్యాక్షన్ నైజం బయటపడిందని తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి జనపాటి వేణుగోపాలరెడ్డి పేర్కొన్నారు. కొత్త రెడ్డిగూడెంలోని ఆయన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ పలు కేసుల్లో ఏ1 ముద్దాయిగా ఉన్న జగన్, విజయసాయిరెడ్డి, పార్టీలోని నాయకులు మొత్తం అవినీతిపరులేనన్నారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, తెలుగురైతు జిల్లా కార్య నిర్వహణ అధికారి పైడిమర్ల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చింతా రమాదేవి, నాయకులు షేక్ గాలిసాహెబ్, వెంకటేశ్వరరావు, లాజరు, ఉయ్యూరు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

రెడ్డిగూడెం: వృత్తి పట్ల అంకితభావంతో పని చేసే విద్యార్థుల మనస్సుల్లో ఉపాధ్యాయులు చిరస్థాయిగా నిలుస్తారని ముచ్చనపల్లి యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ముచ్చనపల్లి ఎంపీయూపీ పాఠశాల్లో సుదీర్ఘకాలం పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శేఖర్, భీక్షాలు, సంధ్యారాణి, కమలమ్మలను శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితాశేఖరరెడ్డి, నాగేశ్వరరావు, సూర్యనారాయణ, విజయబాబు, వాణిశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుల సన్మాన సభలో మాట్లాడుతున్న హెచ్ఎం శ్రీనివాసరెడ్డి



- 20కి పైగా దేశాలలో లైట్ రైల్ పరుగులు
- దేశంలోనే విజయవాడలోనే మొట్టమొదటి లైట్‌రైల్

'లైట్' గా తీసుకోవద్దు! ఒక వ్యవస్థ ఏర్పడితే.. ఆ వ్యవస్థ సుదీర్ఘ కాలం మనగలిగితే అది విజయవంతంగా నడుస్తున్నట్టే లెక్క! లైట్ రైల్ ప్రాజెక్టు రవాణా వ్యవస్థ అన్నది అర్ధ శతాబ్దం కిందటే అభివృద్ధి చెందిన దేశాలలో అక్కడి అత్యుత్తమ రవాణా వ్యవస్థలలో అంతర్భాగంగా ఏర్పాటు కావటం విశేషం. అన్ని రంగాల్లోనూ ప్రపంచ దేశాలతో పోటీలు పడుతున్న చైనా, జపాన్ వంటి దేశాలలో లైట్ రైల్ ప్రాజెక్టులను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు కావటం చూస్తే.. లైట్ రైల్ ప్రాజెక్టుకు భవిష్యత్తు ఉన్నది అన్నది తేటతెల్లమౌతోంది.

ఆ దేశాల్లో లైట్ రైల్.. విజయవంతం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ప్రపంచవ్యాప్తంగా చూస్తే 20 కి పైగా దేశాలలో లైట్ రైల్ ప్రాజెక్టులు విజయవంతంగా నడుస్తున్నాయి. సగటున 13 నుంచి 15 లక్షల జనాభా కలిగిన ప్రాంతాలలో లైట్ రైల్ ప్రాజెక్టులను నడుపుతున్నారు. సగటున 28 నుంచి 35 కిలోమీటర్ల పరిధిలో లైట్ రైల్ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. ఒక్క చైనాలో మాత్రమే 66 కిలోమీటర్ల పైబడి లైట్ రైల్స్ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. డీసీ 600 వీ - డీసీ 750 వీ విద్యుత్ సామర్ధ్యంతో ఇవి పనిచేస్తున్నాయి. ఒక రోజులో సగుటున 1.10 లక్షల నుంచి 2 లక్షల వరకు ప్రయాణీకులు అభివృద్ధి చెందిన దేశాలలోని లైట్ రైల్ ప్రాజెక్టుల్లో పయనిస్తున్నారు. ఇవన్నీ అక్కడ లాభదాయకంగానే ఉండటం గమనార్హం. రెండున్నరేళ్ళ నుంచి మూడేళ్ళ కాల వ్యవధిలోనే సింహభాగం లైట్‌రైల్ ప్రాజెక్టులు సాకారం కావటం గమనార్హం. దేశంలో ప్రత్యేక లైట్ రైల్ ప్రాజెక్టు ఎక్కడా లేదు. నోయిడాలో మెట్రో రైల్ ప్రాజెక్టుకు అనుసంధానం చేయటానికి డీఎల్ఎఫ్ కాలనీ నుంచి 5 కిలోమీటర్ల మేర లైట్ రైల్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది మెట్రోకు అనుసంధానం అవుతుంది కాబట్టి.. పూర్తి స్థాయి ప్రాజెక్టుగా చెప్పటానికి వీలు లేదు. దాదాపుగా 16 నగరాల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులు మాత్రమే నడుస్తున్నాయి. దేశంలోనే తొలి లైట్ రైల్ ప్రాజెక్టు నవ్యాం ధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఏర్పాటు కానుండటం విశేషం. లైట్ రైల్ ప్రాజెక్టు విషయానికి వస్తే మీడియం మెట్రో రైల్ ప్రాజెక్టుల కంటే 25 శాతం వ్యయం తక్కువగా ఉండటం, కిలోమీటర్‌కు రూ.80 కోట్ల వ్యయాన్ని తగ్గించుకోగలగటం, నిర్వహణ ఖర్చును తగ్గించుకోగలగటం, మెట్రోకు దాదాపుగా సరిసమానంగా ప్రయాణీకులను చేరవేయగలగటం వంటి సానుకూల అంశాలున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేస్తోంది. లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు? పరిధి ఎంత? ఎంత మంది ప్రయాణిస్తున్నారు? సాంకేతిక వివరాలు ఏమిటో చూద్దాం...

సింగపూర్‌లో



సింగపూర్‌లో మొత్తం 28.8 కి .మీ విస్తీర్ణంలో లైట్ రైల్ ట్రాన్స్‌పోర్ట్ నడుస్తోంది. 1999లో 7.8 కిలోమీటర్ల మేర మొదటగా లైట్ రైల్ ట్రాన్సిట్‌ను ఏర్పాటు చేశారు. 2005లో సెంగ్‌కాంగ్(తూర్పు) 2005లో సెంగ్‌కాంగ్ (పశ్చిమ)లలో 5, 8 స్టేషన్లతో 10.7 కిలోమీటర్ల మేర విస్తరించారు. 2005లోనే పంగోల్ (తూర్పు)లో 7 స్టేషన్లతోనూ, 2014లో పంగోల్ (పశ్చిమ)లో 6 స్టేషన్లతో మొత్తం 10. 3 కిమీ. మేర విస్తరించారు.

చైనాలో



చైనా విస్తృత లైట్ రైల్ నెట్‌వర్క్ కలిగి ఉంది. చాంగ్‌చున్‌లో రెండు కారిడార్లలో అభివృద్ధి చేశారు. ఒక కారిడార్‌లో లైట్ రైల్, మరో కారిడార్‌లో ర్యాపిడ్ ట్రాన్సిట్‌ను అభివృద్ధి చేశారు. మొత్తం 66.09 కి.మీ. అభివృద్ధి చేశారు. కారిడార్-1 లో సగటున రోజూ 1,40,000 మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటే.. 2లో రోజుకు 2 లక్షల మంది సగటున రాకపోకలు సాగిస్తున్నారు. దీనికంటే ముందుగా చైనాలోని టియన్‌మన్, యూన్ లాంగ్ జిల్లాల్లో 1988 లోనే ఎంటీఆర్ లైట్ రైల్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. మొత్తం 36.2 కి.మీ మేర, డీసీ 750 వీ విద్యుత్ సామర్ధ్యంతో, 1,435 ఎంఎం ట్రాక్‌గేజ్‌తో అభివృద్ధి చేశారు.

తైవాన్‌లో

తైవాన్‌లోని కోషియాంగ్‌లో 22.1 కిలోమీటర్ల నిడివిలో గంటకు 70 కి.మీ. వేగంతో వెళ్ళేలా లైట్ రైల్ ట్రాన్స్‌పోర్టును అభివృద్ధి చేశారు. ఎట్ గ్రేడ్, ఎలివేటెడ్ విధానంలో దీనిని ఏర్పాటు చేశారు. 36 స్టేషన్లకు శ్రీకారం చుట్టారు. 14 స్టేషన్లు ఇంకా నిర్మాణ దశలో ఉన్నాయి. 2018 నుంచి లైట్‌రైల్ ఆపరేషన్స్ ప్రారంభ మౌతాయి. తైవాన్‌లో రెండు ట్రాక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ట్రాక్‌గేజ్ 1,435 ఎంఎంగా ఉంటుంది. రెండు స్టేషన్‌ల దగ్గర టెర్మినల్ బిల్డింగ్స్ ఏర్పాటు చేశారు.

ఇజ్రాయెల్‌లో

ఇజ్రాయెల్ దేశంలోని జెరూసలేంలో సిటీ పాస్ కన్సార్టియం సంస్థ 13.8 కిలోమీటర్ల దూరంలో ఒక కారిడార్‌లో ట్రామ్ విధానంలో లైట్ మెట్రో రైల్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. రెండు ట్రాకుల విధానంలో దీనిని ఏర్పాటు చేశారు. గంటకు 50 కి.మీ వేగంతో, డీసీ 750 వీ విద్యుత్ వ్యవస్థతో ఏర్పాటైన లైట్ రైల్‌ను 2011లో ప్రారంభించారు. ఆగస్టు 19, 20011లో ఫ్రీ ట్రయిల్ వేశారు. రోజూ సగటున 1,30,000 మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారు.

జపాన్‌లో



జపాన్ దేశం లైట్ మెట్రో రైల్స్ కు పెద్ద పీట వేసింది. ఒసాకా, సకాయ్, ఒసాకా ప్రిఫెక్చర్, జపాన్ లలో ట్రామ్ వే విధానంలో లైట్ రైల్ వ్యవస్థను అభివృద్ధి. చేయటం జరిగింది. ఫుకోకా ప్రిఫెక్చర్ ప్రాంతంలో 16 కిలోమీటర్ల పరిధిలో ఎలక్ట్రికల్ లైట్ రైల్ వ్యవస్థను అభివృద్ధి చేయటం జరిగింది. మార్చి 21, 1956 లోనే దీనిని ప్రారంభించటం జరిగింది. అప్పట్లోనే 1435 ఎంఎం గేజ్ , డీసీ 600 వీ విద్యుత్ సామర్ధ్యంతో ఏర్పాటు చేయటం విశేషం. గంటకు 60 కి.మీ వేగంతో లైట్ రైళ్ళు ప్రయాణిస్తాయి. ఈ నిడివిలోనే మొత్తం 21 స్టేషన్ల నిర్మాణం తలపెట్టారు. కురోసాకి, చికుహో నొగాటాలలో టెర్మినల్ బిల్డింగ్స్‌ను ఏర్పాటు చేశారు.

మరెన్నో దేశాల్లో...

ఫిలిప్పైన్‌లో రెండు ప్రాంతాలలో లైట్ రైల్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. టర్కీలో రెండు చోట్ల, తైవాన్‌లో ఒక చోట, బెల్జియంలో ఒకటి, ఐర్లాండ్‌లో లూస్ ప్రాంతంలో ఒకటి, ఇటలీలో రెండు చోట్ల , నెదర్లాండ్స్, నార్వే, పోలండ్, పోర్చుగల్ , రొమేనియా, స్పెయిన్, స్విట్జర్లాండ్, ఉక్రెయిన్, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలలో లైట్ రైల్ ప్రాజెక్టులు విజయవంతంగా నడుస్తున్నాయి.



తైవాన్‌లో లైట్ రైల్

మంగళగిరిలో జపాన్ బృందం పర్యటన

ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై త్వరలో సర్వే


మంగళగిరి టౌన్: రాజధాని ప్రాంతంలో ప్రధాన పట్టణంగా వున్న మంగళగిరిలో భవిష్యత్ అవసరాల మేరకు ట్రాఫిక్‌ను ఎలా క్రమబద్ధీకరించాలని అనే విషయమ్మై సమగ్ర సర్వే నిర్వహించేందుకు జపాన్ ప్రతినిధి బృందం శనివారం పట్టణంలో పర్యటించింది. సీఆర్‌డీఏ పరిధిలోని అన్ని పట్టణాల్లో భవిష్యత్ అవసరాలపై సర్వే నిర్వహించి తగిన సలహాలు, సూచనలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జపాన్‌కు చెందిన జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ సొసైటీకి బాధ్యతలను అప్పగించింది. 2050 నాటికి జనాభా ఎంతవరకు పెరగొచ్చు, అలాంటి పరిస్థితులలో ఇప్పుడున్న ఇరుకు రోడ్లను ఎంత మేరకు విస్తరించాలి, ఏయే ప్రాంతాలను విస్తరిస్తే అనుకూలంగా వుంటుంది అనే అంశాలను ఈ సొసైటీ పరిశీలిస్తుంది. ఈ సొసైటీకి రాష్ట్రానికి చెందిన ఆర్వీ అసోసియేట్స్ సహకారం అందించనుంది. సొసైటీ ప్రతినిధి టొనోహిరో టకాతి, ఆర్వీ అసోసియేట్స్ మేనేజరు కే జగదీష్‌లు అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదార్లను పరిశీలించారు. వైష్ణవి కల్యాణ మండపం వద్ద నుంచి మిద్దె సెంటరు మీదుగా వడ్లపూడి సెంటరు వరకు తిరిగారు. అనంతరం పట్టణం నుంచి బైపాస్‌ను చేరుకునేందుకు మరోమార్గంగా వున్న ఆత్మకూరు రోడ్డును సందర్శించారు. మునిసిపల్ కమిషనరు ఎన్వీ నాగేశ్వరరావు బృందానికి కావలసిన వివరాలను వెల్లడించారు. ట్రాఫిక్‌తోపాటు మోటరైజ్డ్, నాన్ మోటరైజ్డ్ వాహనాలు, ఇతర అంశాలను సమగ్ర సర్వే నిర్వహించనున్నారు. మరో వారం పదిరోజుల్లో సర్వే ప్రారంభమవుతుందని, అధ్యయనం అనంతరం తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తారని తెలిపారు. బృందం వెంట మునిసిపల్ డీఈ పంచుమర్తి ఏడుకొండలు, ఏఈ రాము, ప్రణాళికా విభాగం అధికారి మల్లికార్జునరావు, కౌన్సిలర్లు నరేంద్ర, గోలి నాగశ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు వున్నారు.



మంగళగిరి మిద్దె సెంటరును పరిశీలిస్తున్న జపాన్ ప్రతినిధి బృందం

లేఅవుట్ల అభివృద్ధి చకచకా..

- జోన్- 3లోని ఎల్పీఎస్ లేఅవుట్లకు త్వరలో టెండర్లు
- అంచనా వ్యయం సుమారు రూ.841 కోట్లు
- ఈ జోన్‌లో నేలపాడు, శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి
- ఇప్పటికే 2 జోన్లకు రూ.1331 కోట్లతో టెండర్ల ఆహ్వానం



(ఆంధ్రజ్యోతి, అమరావతి)
రాజధాని ప్రాంతంలోని మరి కొన్ని గ్రామాలకు చెందిన ఎల్పీఎస్ లేఅవుట్లను అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి పరచేందుకు సీఆర్డీయే ఒకట్రెండు రోజుల్లో టెండర్లను పిలవబోతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. జోన్-3 లో కొంత కొంత చేరి ఉన్న నేలపాడు, శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి లేఅవుట్ల కోసం సుమారు రూ.841 కోట్లతో అంచనాలు రూపొందించిన ఈ సంస్థ ఆ పనులు చేపట్టే కాంట్రాక్టర్ల ఎంపిక కోసం నేడోరేపో బిడ్లను ఆహ్వానించబోతోందని సమాచారం.

గత వారం, 10 రోజుల్లో జోన్-1, జోన్-2 ల అభివృద్ధి కోసం సీఆర్డీయే రూ.1331.11 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించిన సంగతి విదితమే. అంటే.. జోన్-3తో కలిపి ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి సీఆర్డీయే మొత్తంమీద రూ.2172.11 కోట్ల విలువైన పనులకు టెండర్లను పిలుస్తున్నట్లవుతోంది!

ఇదే కోవలో.. రాజధానిలోని మిగిలిన అన్ని జోన్లలో ఉన్న ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధి కోసం కూడా వెంటవెంటనే టెండర్లు పిలిచేందుకు ఈ సంస్థ సిద్ధమవుతోంది.

12 జోన్లు- 29 గ్రామాలు..

రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన 29 గ్రామాలకు చెందిన వారికి బదులుగా కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లతో కూడిన ఎల్పీఎస్ లేఅవుట్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పరుస్తామని పూలింగ్ సమయంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి విదితమే. ఈ వాగ్దానాన్ని నెరవేర్చేందుకు సీఆర్డీయే సదరు లేఅవుట్లను 12 జోన్లుగా విభజించింది. అయితే ఇలా చేసేటప్పుడు ఆయా గ్రామాలను కాకుండా ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పనలో భాగంగా రాజధానిలో ఏర్పాటు చేసే సీవరేజ్ లైన్ల లెవెల్స్‌ను పరిగణనలోకి తీసుకుంది. ఫలితంగా.. చాలా గ్రామాల లేఅవుట్లు ఏదో ఒక జోన్‌లో పూర్తిగా రాకుండా, వాటిల్లోని కొన్ని ప్లాట్లు ఒక జోన్‌లో, మరి కొన్ని ఇంకొక జోన్ పరిధిలోకి వచ్చాయి. ఉదాహరణకు.. అనంతవరం లేఅవుట్‌లోని ప్లాట్లు జోన్-1, 2, 4, 5ల్లో రాగా, శాఖమూరుకు చెందినవి 1, 2, 3, 9లలో ఉన్నాయి. కాగా.. 12 జోన్లలో 8 (ఉండవల్లి), 11 (పెనుమాక)లకు టెండర్లు పిలిచే విషయాన్ని సీఆర్డీయే ప్రస్తుతానికి పక్కన పెట్టింది. ల్యాండ్ పూలింగ్‌ను వ్యతిరేకిస్తూ, ఆ విధానంలో తమ భూములను రాజధానికి ఇచ్చేందుకు ఆయా గ్రామాల్లోని మెజారిటీ రైతులు నిరాకరిస్తుండడం ఇందుకు కారణం.

రూ.10 వేల కోట్లు ఇవ్వనున్న 'హడ్కో'

మొత్తం 12లో 8, 11ని మినహాయించి, మిగిలిన 10 జోన్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పరచేందుకు మొత్తం సుమారు రూ.14,000- రూ.15,000 కోట్ల వ్యయమవుతుందని సీఆర్డీయే అంచనా వేసినట్లు తెలుస్తోంది. ఈ నిధుల కోసం 'హడ్కో'ను ఈ సంస్థ ఆశ్రయించగా రూ.10,000 కోట్ల వరకూ రుణంగా ఇచ్చేందుకు అంగీకరించింది. దీంతో ఒకపక్క మిగిలిన దాదాపు రూ.5,000 కోట్ల సమీకరణకు మార్గాలను అన్వేషిస్తూనే, మరొకపక్క మంజూరైన హడ్కో రుణంతో ఒకదాని వెంబడి ఒక జోన్ అభివృద్ధికి సీఆర్డీయే టెండర్లను పిలుస్తోంది. ఇప్పటికి జోన్-1 (అనంతవరం, నెక్కల్లు, శాఖమూరు లేఅవుట్లలో కొంతకొంత భాగం- అన్నీ కలిపి 2144.40 ఎకరాలు)కు రూ.632.90 కోట్లతోనూ, జోన్-2 (నేలపాడు, శాఖమూరు, నెక్కల్లు, తుళ్లూరు, అనంతవరంలలో కొంత భాగం- మొత్తం 2085.49 ఎకరాలు)కు రూ.698.21 కోట్లతోనూ బిడ్లను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఇదే కోవలో.. నేడో రేపో జోన్-3 (మొత్తం 2138.99 ఎకరాలు)కు కూడా టెండర్లను పిలవనుంది. మిగిలిన 7 జోన్లకు సంబంధించిన బిడ్లను రానున్న కొద్ది నెలల్లో పిలిచేందుకు వీలుగా అధికారులు అంచనాలను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నారు. నిధుల లభ్యతనుబట్టి వీటి టెండర్లను పిలుస్తారని తెలుస్తోంది.

ఏమేం వసతులు కల్పిస్తారంటే..

ఈ నిధులతో ఎల్పీఎస్ లేఅవుట్లలో అత్యాధునిక రహదారులు, మురుగుకాల్వలు, నీటి సరఫరా, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, పునరుపయోగానికి ఉద్దేశించిన నీరు ఇత్యాది వాటికి సంబంధించిన వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. అమరావతి బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్ లో భాగంగా జలవనరులు, పచ్చదనం పెంపొందిస్తారు. ఎంపికైన సంస్థలు ఈ పను లను ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో చేయడమే కాకుండా ఆయా మౌలిక వసతులను ఏడేళ్లపాటు నిర్వహించాల్సి ఉంటుంది.

నిర్మాణ పద్ధతులపై అవగాహన

● అర్బన్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ ఆటోమేషన్‌పై శిక్షణ

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో నిర్మాణ కార్యకలాపాలు ఊపందుకుంటున్న తరుణంలో 'అర్బన్ ఇంజినీరింగ్, కన్ స్ట్రక్షన్ ఆటోమేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అంశంపై విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం వర్క్‌షాపు నిర్వహించారు. దేశ, విదేశాలకు చెందిన నిపుణులు పాల్గొని, ఆయా అంశాల గురించి వివరించారు. సీఆర్డీయే, అమృత యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మోడరన్ ప్రికాస్ట్ కన్‌స్ట్రక్షన్, సీస్మిక్ డిజైన్స్ ఫర్ రెసిలియెంట్ ప్రికాస్ట్ కన్‌స్ట్రక్షన్ అనే అంశంపై డాక్టర్ స్పైరోస్ ట్సోకంటాస్, డిజాస్టర్ రిసిలియెంట్ సిటీస్‌పై డాక్టర్ టి.ఎం.శ్రీవల్స కొలత్యార్ వివరించారు. ప్రికాస్టింగ్ విధానంలో ప్రత్యేక డిజైన్‌కాన్సెప్ట్, హైరైజ్ ఆఫీస్ భవనాలు, ఆస్ట్రేలియా ప్రిక్యాస్టింగ్ విధానం, ప్రికాస్ట్ బీమ్, రోబోటిక్ షట్టరింగ్ టెక్నాలజీ, ఆటోమేటెడ్ కాంక్రీట్ స్ట్రక్చర్ డబుల్‌వాల్, ఆటోమేటెడ్ వైర్‌మెష్ వెల్డింగ్, అఫర్డబుల్ హౌసింగ్ తదితర అంశాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజెప్పారు. దేశ, విదేశాల్లోని వివిధ ప్రాంతాల్లో అనుసరించే నిర్మాణ విధానాలు, టెక్నాలజీ గురించి వివరించారు. బిల్డింగ్ ఇన్ఫర్మేషన్‌మోడల్ (బీఐఎం)ను ఉపయోగించే జరిపే నిర్మాణాల గురించి జి.భాను, జియో టెక్నికల్ ఇంజినీరింగ్‌లో సస్టెయినబిలిటీ అనే అంశంపై డాక్టర్ అనిల్‌కుమార్‌శర్మ తెలిపారు. రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్ అప్లికేషన్స్ ఫర్ అర్బన్ ప్లానింగ్‌పై డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి, స్మార్ట్ సిటీల్లో హరిత నివాస వాతావరణం అనే అంశంపై పి.స్వాతి, స్మార్ట్ సిటీల్లో మోటారురహిత రవాణాపై డాక్టర్ టి.ఎం.రాహుల్ వివరించారు. ఈ వర్క్‌షాపు సమన్వయకర్తలుగా అమృత యూనివర్సిటీ డైరెక్టర్ (ఎఫ్‌అండ్‌ఎ) భూలక్ష్మీ సత్యసాయి, సీఆర్డీయే జాయింట్ డైరెక్టర్ (హెచ్‌ఆర్) ఎస్.శర్మద వ్యవహరించారు. సీఆర్డీయే ఇంజినీరింగ్, ప్లానింగ్, అర్బన్ ఇన్‌ఫ్రా సర్వీసెస్, ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ హౌస్‌బిల్డింగ్ అధికారులతోపాటు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ)కి చెందిన అధికారులు కూడా ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు.

ఆరేళ్ల తరువాత ఆధార్‌తో అమ్మఒడికి..!


కళ్యాణ్ (గుడివాడ), షకీర్ (చిత్తూరు), మూగరాజు (మహబూబ్‌నగర్)

(బళ్లారి, ఆంధ్రజ్యోతి): ఈ ఫొటోల్లో కనిపిస్తున్న ముగ్గురు పిల్లలూ మానసిక ఎదుగుదల సరిగ్గాలేక ఇబ్బంది పడుతున్నారు. వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఈ ముగ్గురూ అమ్మ ఒడికి దూరమై దాదాపు ఆరేళ్లు అవుతోంది. ఆధార్ కార్డు కోసం చేసిన ప్రయత్నం వీరిని తల్లిదండ్రుల చెంతకు చేర్చింది. ఈ అరుదైన సంఘటన బళ్లారిలో శనివారం జరిగింది. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన బి.కళ్యాణ్ పుట్టుకతో మూగ. ఇతడి తల్లిదండ్రులు నాగలక్ష్మి, రాంభూపాలుడు మైసూరు వెళ్లిన సమయంలో రాత్రిపూట కనిపించిన రైలు ఎక్కి ఎటో వెళ్లిపోయాడు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన షకీర్ చెవిటి, మూగ, నిలబడలేడు. ఇతను చెన్నైలో తప్పిపోయాడు. మూగరాజు అలియాస్ కొత్తవారి రాజుది మహబుబ్‌నగర్ జిల్లా కొరిచెరు గ్రామం. శివమొగ్గ రైల్వేస్టేషన్‌లో అనాథలుగా పడి ఉన్న ఈ ముగ్గురిని రైల్వే అధికారులు బళ్లారిలోని బుద్ధిమాంద్య బాలకుల మందిరానికి అప్పగించారు. ఇటీవల అక్కడి అధికారులు వీరికి ఆధార్ కోసం ఐరిస్ తీసేందుకు యత్నించగా అప్పటికే వారికి ఆధార్ ఉన్నట్లు తేలింది. దీంతో వారు వివరాలు రాబట్టి పిల్లల తల్లిండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు తరలివచ్చి తమ పిల్లలను చూసి ఆనందంతో ఉప్పొంగారు. వారి వివరాలను నిర్ధారించుకొన్న తర్వాత అధికారులు పిల్లలను కన్నవారికి అప్పగించారు.

మాజీ ప్రధాని పీవీని అవమానించిన ఘనత వైఎస్‌దే

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి


మాట్లాడుతున్న గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్

విజయవాడ: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై జగన్ అనుచిత వాఖ్యలను రాజకియాలకు అతీతంగా అన్ని పార్టీలు ఖండించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ వరప్రసాద్ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గొట్టిపాటి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం నుంచి మాజీ ప్రధాని దిగవంత పీవీ నరసింహరావును పార్లమెంట్ స్థానానికి ఏకగ్రీవం చేసిన ఘనత టీడీపీదైతే ఆయనపై చెప్పులు వేయించిన ఘనుడు వైఎస్ అని విమర్శించారు. నంద్యాల సభలో ముఖ్యమంత్రిపై వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి చేసిన వాఖ్యలను సుమోటోగా తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చిరుమామిళ్ల సుర్యనారాయణ ప్రసాద్, లుక్కా సాయిరాం గౌడ్, శాఖమూరి పూర్ణ చంద్రరావు, కొంగర సాయి, నందమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి రూ.4వేల కోట్ల ప్రతిపాదనలు

● ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు

సత్తెనపల్లి: రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి రూ.4 వేల కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రాష్ట్ర ఆర్‌అండ్‌బీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ అతిథి గృహంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవేల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రెండేళ్లకు రూ.94 వేల కోట్ల నిధులను మంజూరు చేయబోతున్నట్లు సంబంధిత కేంద్ర మంత్రి ప్రకటించినట్లు మంత్రి తెలిపారు. నిధులు మంజూరు కాగానే రాష్ట్రంలో ప్రాధాన్యత క్రమంలో రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. రోడ్ల అభివృద్ధికి సంబంధించి 13 జిల్లాల ఆర్‌అండ్‌బి ఎస్‌ఈల నుంచి వివరాలు సేకరించామన్నారు. విశాఖ భూముల కుంభకోణ విషయంలో సిట్ నిజాయితీగా వ్యవహరిస్తుందన్నారు. భూముల కుంభకోణ ఆరోపణలు రుజువైతే చట్టం తనపని తాను చేసుకుపోతుందన్నారు. విచారణలో వాస్తవాలు బయటపడితే మంత్రి అయినా, ఎమ్మెల్యే అయినా చర్యలకు ఒకటేనన్నారు.

శివుని అనుగ్రహాన్ని చాటిన భక్తమార్కండేయ

విజయవాడ కల్చరల్ : ఎక్స్‌రే సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఏడు రోజుల పాటు ఘంటసాల ప్రభుత్వం సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న హరికథా సప్తాహంలో భాగంగా శనివారం భక్తమార్కండేయ కథను గానం చేశారు. పెండెం ధర్మారావు భాగవతార్ ఆదిభట్ల నారాయణదాసు రచించిన కథను ఆలపించారు. శరణాగతి తత్వంతో పరమేశ్వరుని చరణాలు పట్టుకుంటే అపరిమితమైన వాత్సల్యాన్ని ఆవిష్కరిస్తాడని చక్కని పద్యగానంతో చతురోక్తులతో నవరస భరితంగా గానం చేశారు. వీరికి వాయులీనంపై పాణ్యం దక్షిణామూర్తి, మృదంగంపై అమ్ముల ప్రసాదులు వాద్యసహకారం అందించారు. కార్యక్రమంలో ఎక్స్‌రే కొల్లూరి, బోడి ఆంజనేయరాజు, చామర్తి వెంకట సుబ్బయ్యలు పాల్గొన్నారు.

ఘనంగా రావి నాంచారయ్య ట్రస్ట్ వార్షికోత్సవం

రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఆధ్వర్యంలో రావి నాంచారయ్య ట్రస్ట్ ఆరవ వార్షికోత్సవం గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పేద విద్యార్థులకు, పేద కళాకారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రంగస్థల పౌరాణిక నటుడు ఆర్.ఎ.నాయుడుకు ఆత్మీయ సత్కారం నిర్వహించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షుడు భగవంతరావు, సెక్రటరి దాసరి నవీన్, రోటరీ సభ్యులు యుపీఎల్ సంస్థ ప్రతినిధి సురేష్‌రెడ్డి రావి వెంకట్, త్రినాథ్ నాయుడు, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. అనంతరం భక్తచింతామణి, రామాంజనేయయుద్ధం, సత్యహరిశ్చంద్ర నాటకాల్లోని పలు సన్నివేశాలు ప్రదర్శించారు.

14 రాత్రి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విజయవాడ కల్చరల్: రాష్ట్రంలో సాంస్కృతిక సామాజిక, ధార్మిక ఆచారాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించి భావితారలకు తెలియజేయటమే లక్ష్యంగా అమరావతి ఉత్సవ సమితి పని చేస్తుందని ఆ సమితి అధ్యక్షుడు ముత్తవరపు మురళీకృష్ణ అన్నారు. లబ్బీపేటలోని ఆంధ్రా చాంబర్ హాలులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 14వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 12.30 వరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, భరతమాత పూజ, కాగడాల ప్రదర్శనలు చేయనున్నట్లు తెలిపారు. బాలగంగాధర్ తిలక్ పేరిట రాష్ట్రంలోని వివిధ రంగాలలో దేశ హితం కోసం పని చేస్తున్న ప్రముఖులకు అవార్డులను ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటితో పాటు గోవుల పెంపక అవసరం, సంక్రాంతి, భోగి వేడుకలు, వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటు కాలుష్యానికి, సంస్కృతి సంప్రదాయలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, వీటన్నిటిపై అవగాహన కల్పిస్తూ అమరావతి ఉత్సవ సమితి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అమరావతి ఉత్సవ సమితి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కుమారస్వామితో పాటు తోండేపు హనుమంతరావు, కె.లక్ష్మిపద్మజ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ వెబ్ కౌన్సెలింగ్ ప్రారంభం

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

మొదటి విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిపోయిన కాంపిటెంట్ అథారిటీ ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి శనివారం మధ్యాహ్నం నుంచి వెబ్‌కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఈనెల ఏడు మధ్యాహ్నం వరకు వెబ్‌కౌన్సెలింగ్ కొనసాగనుంది. కాలేజీలలో సీట్లు పొంది రిపోర్ట్ చేయనివారి సీట్లు, మొదటి విడత కౌన్సెలింగ్ అనంతరం సుమారు 540కుపైగా బీడీఎస్ సీట్లు, 180కుపైగా ఎంబీబీఎస్ సీట్లు కాంపిటెంట్ అథారిటీ కోటా కింద సీట్లు మిగిలాయి.

జగన్ వ్యాఖ్యలను సమర్ధించడం సిగ్గు

జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆచంట సునీత

జగ్గయ్యపేట: జగన్ చేసిన ఆరోపణలను సిగ్గు లేకుండా ఆ పార్టీ నేతలు సమర్ధించుకుంటున్నారని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆచంట సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె శనివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను ప్రజలు అంతా ముక్త కంఠంతో ఖండిస్తున్న వైసీపీ నేతలు సమర్ధించుకోవటం ధారుణమని అన్నారు. జగన్ వైఖరి నచ్చకనే 21 మంది ఎమ్మెల్యేలు తెలుగుదేశంలో చేరారని అన్నారు. రోజా మహిళా జాతికే మచ్చ తెచ్చేలా మాట్లాడుతున్నారని, ఆమెకు రాష్ట్ర బహిష్కారం తప్పదన్నారు. జగన్ వైఖరీతో వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ మూత పడక తప్పదన్నారు. సీఎంను కాల్చి చంపాలని భావిస్తున్న ఆయనకు ప్రజలంటే ఏ పాటి గౌరవం, ప్రాణాలకు విలువ ఇస్తాడో తెలుస్తుందన్నారు.

దుర్గగుడి పవిత్రోత్సవాలు 12 నుంచి

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు త్రయాహ్నిక దీక్షా పూర్వక పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ఏ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 12న ఆలయ శుద్ధి అమ్మవారి ప్రధాన ఉపాలయమూర్తులకు స్నపనాభిషేకం, అలంకారం, ప్రాతఃకాల అర్చన, భక్తులకు సర్వదర్శనం ప్రారంభం అవుతుందని, ఆ రోజు ఉదయం జరిగే ఖడ్గమాల సేవ నిలుపుదల చేసినట్లు ఈవో పేర్కొన్నారు. 13న దేవతామూర్తులకు పవిత్రధారణ, ఉదయం నుంచి వివిధ వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 14న ఉదయం నిత్యహోమాలు, పూర్ణాహుతి కలశోద్వాసన నిర్వహించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ఒలింపిక్ సంఘం అక్రమాలపై

సీబీసీఐడీ విచారణ జరపాలి

గాంధీనగర్ : కృష్ణాజిల్లా ఒలింపిక్ సంఘంలో జరిగిన అక్రమాలపై సీబీసీఐడీ విచారణ చేపడితే అక్రమార్కులు ఎవరో తెలుస్తుందని ఒలింపిక్ సంఘం కోశాధికారి కె.పి.రావు పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కె.పి.రావు మాట్లాడుతూ అన్యాయంగా, అక్రమంగా తమ ఒలింపిక్ సంఘాన్ని రద్దు చేశారని, ఏది నిజమైన, సంఘమో ఏది నకిలీ సంఘమో త్వరలోనే తెలుస్తుందని అన్నారు. ఒలింపిక్ సంఘంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీ సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లనున్నట్టు తెలిపారు. కొంతమంది తనపై అవాకులు చవాకులు పేలుతున్నారని, సీబీసీఐడీ విచారణ చేపడితే దోచుకున్న సొమ్ము బయటికి వస్తుందన్నారు. కొమ్మారెడ్డి పట్టాభిని హోటల్ అసోసియేషన్ నుంచి ఎందుకు తొలగించారో అందరికి తెలిసిన విషయమన్నారు. ఒలింపిక్ సంఘంలో 40 ఏళ్ల నుంచి ఉన్న తనపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఉషారామ విద్యార్ధుల స్వచ్ఛభారత్




స్వచ్ఛ భారత్‌లో విద్యార్థులు

తేలప్రోలు(ఉంగుటూరు): ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ఎస్ విద్యార్థులు మండల పరిధిలోని కొయ్యగూరపాడులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఎంపీయూపీ పాఠశాల ప్రాంగణానికి రంగులు వేసి, పిచ్చిమొక్కలు తొలగించి మొక్కలను నాటారు. స్కూల్ చుట్టూ డ్రైనేజీలను తవ్వి, చెత్తకుండీలను ఏర్పాటు చేశారు. స్కూల్ విద్యార్థులకు పాఠశాల, పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరి, ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ, హెచ్ఎం జ్ఞానానందం పాల్గొన్నారు.

మెగా..క్రమబద్ధీకరణ..!

- ● 25 వేల పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం
- ● మరో 10 వేలకు పైగా కొత్త పట్టాలు
- ● ఆక్రమణదారుల స్థలాల క్రమబద్ధీకరణకు మినహాయింపు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

బెజవాడలో.. మరికొద్ది రోజుల్లో పేద, మధ్య తరగతి వర్గాలకు స్వాంతన కలిగించటానికి మెగా క్రమబద్ధీకరణ జరగనుంది. క్రమబద్ధీకరణలో భాగంగా నూతనంగా ఇళ్ల పట్టాలు ఇవ్వటం, గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించటంతో పాటు ఆక్రమణ దారుల స్థలాలను రెగ్యులరైజ్ చేయటం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. విజయవాడ నగర జనాభాలో 27 శాతం మేరకు కొండ ప్రాంతాల్లో నివశిస్తున్నారు. మరో 25 శాతంపైగా కాల్వగట్లు, నదీతీర ప్రాంతాల్లో నివశిస్తున్నారు. గతంలో కొండ ప్రాంతాల్లో నివశించే వారికి మాత్రం 25 వేల వరకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఆ తర్వాత ఇప్పటి వరకు కొత్తగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నవారికి ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు. ఎప్పటి నుంచో కొండ ప్రాంత వాసులు పట్టాలకోసం డిమాండ్ చేస్తున్నారు. నగరంలో కొండ ప్రాంత వాసులకు ఇళ్ల పట్టాల క్రమబద్ధీకరణ రాజకీయ హామీగా మిగిలిపోయింది. కిందటి ఎన్నికల్లో టీడీపీ కూడా హామీ ఇచ్చింది. ఘన విజయాన్ని సాధించింది. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, 37 మంది కార్పొరేటర్లకు నగర ప్రజలు పట్టం కట్టారు. ఈ క్రమంలో టీడీపీ ప్రభుత్వం కూడా తానిచ్చిన హామీలను నెరవేర్చే అంశంపై దృష్టి సారించింది. గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారి లెక్క తీయించింది. పాతిక వేల మంది బీ ఫారం పట్టాలు పొందిన వారందరికీ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించింది. ఈ చర్యతో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలు ప్రజల ఆస్తిగా మారనుంది. కొత్తగా గుర్తించిన పది వేల మందికి బీ ఫారం పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పది వేల మందికి తక్షణం రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉండదు. అయితే ఇంటికి పట్టా వస్తుంది. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పిస్తారు. కొండ ప్రాంతాల్లో ఉండే వారి కోసం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, నూతనంగా బీ ఫారం పట్టాల పంపిణీ ఒక ఎత్తు అయితే నగరంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన పేదలకు స్వాంతన కలిగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదలకు రెగ్యులైజేషన్ సదుపాయం కల్పించాలని గతంలో ప్రభుత్వం 296 జీవో విడుదల చేసింది. ఆ తర్వాత ప్రభుత్వం కొన్ని సవరింపులు చేస్తూ 135వ నంబర్ జీవోను విడుదల చేసింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నగరంలో పది వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే సింహభాగం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. కేవలం 800 మందికి మాత్రమే క్రమబద్ధీకరణ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల గురించి తెలియకుండా కాలువగట్టు వాసులు, కృష్ణాతీర ప్రాంత వాసులు కూడా దరఖాస్తు చేసుకున్నారు. మార్గదర్శకాల గురించి తెలిసిన వారు ఎలాంటి దరఖాస్తులు చేయలేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని జీవో నంబర్ 135లో పొందు పరిచిన కొన్ని నిబంధనలకు మినహాయింపు ఇచ్చే విషయమే ప్రభుత్వం ఆలోచిస్తోంది. జీవో 135కు సవరింపులు చేయటం ద్వారా ప్రభుత్వ ఆక్రమిత స్థలాలలో ఉన్న మరింత మంది పేద, మధ్యతరగతి వర్గాలకు న్యాయం చేయాలని భావిస్తోంది.

ఆన్‌లైన్‌లో కొత్త సిరీస్ ఫ్యాన్సీ నంబర్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రవాణా, రవాణాయేతర వాహనాలకు ఆన్‌లైన్‌లో సరికొత్త ప్రీమియం (ఫ్యాన్సీ) శ్రేణి నంబర్లు అందుబాటులోకి వచ్చాయి. ఏపీ 16 ఈజే సిరీస్‌పై సరికొత్త నంబర్లు అందుబాటులోకి వచ్చాయి. వాహనాలు కొనుగోలు చేసిన వారు వాహన డీలర్ల దగ్గరే రూ. 100లు చెల్లించి ప్రీమియం (ఫ్యాన్సీ) నంబర్‌ను నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. వాహన డీలర్ దగ్గర ప్రీమియం నంబర్ నమోదు చేయించుకున్న తర్వాత టెంపరరీ రిజిస్ట్రేషన్ చేయించుకుని రవాణా శాఖ కార్యాలయానికి రావాల్సి ఉంటుంది. రవాణా శాఖ కార్యాలయానికి వచ్చేటపుడు ఎంచుకున్న ప్రీమియం నంబర్‌కు సంబంధించిన నిర్ణీత ఫీజుకు ఒక డిమాండ్ డ్రాఫ్ట్, ఆక్షన్‌లో పాడుకునేందుకు ఎంత కోట్ చేయగలరో ఆ మొత్తానికి మరో డిమాండ్ డ్రాఫ్ట్‌ను తీసుకుని రావాల్సి ఉంటుంది. ఎంచుకున్న ప్రీమియం నెంబర్‌కు పోటీ వస్తే.. ఆక్షన్‌లో ఎక్కువ కోట్ చేసిన వారికి ఆ నెంబర్‌ను కేటాయిస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీసీ) ఈ మీరా ప్రసాద్ తెలిపారు.

ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చిన సరికొత్త సిరీస్ ప్రీమియం నంబర్లు

ట్రాన్స్‌పోర్టు కేటగిరీ

ఏపీ 16 టీఎల్ 0001 ఏపీ 16 టీఎల్ 0003 ఏపీ 16 టీఎల్ 0005 ఏపీ 16 టీఎల్ 0007 ఏపీ 16 టీఎల్ 0009 ఏపీ 16 టీఎల్ 0999 ఏపీ 16 టీఎల్ 0111 ఏపీ 16 టీఎల్ 0123 ఏపీ16 టీఎల్ 0222 ఏపీ 16 టీఎల్ 0306 ఏపీ 16 టీఎల్ 0333 ఏపీ 16 టీఎల్ 0369 ఏపీ 16 టీఎల్ 0405 ఏపీ 16 టీఎల్ 0444 ఏపీ 16 టీఎల్ 0555 ఏపీ 16 టీఎల్ 0567 ఏపీ 16 టీఎల్ 0666ఏపీ16 టీఎల్ 0777 ఏపీ 16 టీఎల్ 0786 ఏపీ 16 టీఎల్ 0789 ఏపీ 16 టీఎల్ 0818 ఏపీ 16 టీఎల్ 0888 ఏపీ 16 టీఎల్ 0909 ఏపీ 16 టీఎల్ 0999 ఏపీ 16 టీఎల్ 1111 ఏపీ 16 టీఎల్ 1116 ఏపీ 16 టీఎల్ 1188 ఏపీ 16 టీఎల్ 1234 ఏపీ 16 టీఎల్ 1314

నాన్ ట్రాన్స్‌పోర్టు కేటగిరీ

ఏపీ 16 ఈజే 0001 ఏపీ 16ఈజే 003 ఏపీ 16 ఈజే 005 ఏపీ 16 ఈజే 0006 ఏపీ 16ఈజే 0007 ఏపీ 16ఈజే 009 ఏపీ 16ఈజే 0111 ఏపీ 16 ఈజే 0 123ఏపీ 16ఈజే 0222 ఏపీ 16ఈజే 0234 ఏపీ 16ఈజే 0306ఏపీ 16 ఈజే 0333 ఏపీ 16 ఈజే 0369ఏపీ 16ఈజే 0405 ఏపీ 16ఈజే 0444 ఏపీ 16 ఈజే 0555 ఏపీ 16 ఈజే 0567 ఏపీ 16 ఈజే 0666 ఏపీ 16ఈజే 0777 ఏపీ 16ఈజే 0786 ఏపీ 16ఈజే 0789 ఏపీ 16 ఈజే 0818 ఏపీ 16 ఈజే 0088ఏపీ 16ఈజే 0909 ఏపీ 16ఈజే 0999 ఏపీ 16 ఈజే 1111 ఏపీ 16 ఈజే 1116.

వెంకయ్య నాయుడి ఎన్నిక తెలుగు జాతికి గర్వకారణం

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

విజయవాడ: దేశ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయిన ఎం వెంకయ్య నాయుడు తెలుగు జాతికి గర్వకారణమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. దేశ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయిన సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధరణ కార్యకర్తగా పార్టీలో చేరి అత్యున్నత పదవులు చేపట్టిన వెంకయ్యనాయుడును ప్రతీ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశంలోనే అత్యంత గౌరవప్రదమైన పదవి దక్కడం తాము అదృష్టంగా భావిస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడు పదవిని తెలుగు వారికి దేశ ప్రధాని నరేంద్ర మోది ఇచ్చిన బహుమతిగా స్వీకరించాలని అభిప్రాయపడ్డారు. అనంతరం నగర బీజేపీ నేతలు, కార్యకర్తలకు మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్నారు.



మంత్రికి మిఠాయిలు తినిపిస్తున్న బీజేపీ నాయకులు

నదులపై ప్రజలకు హక్కు

- రాజధానికి మేం వ్యతిరేకం కాదు
- కాంక్రీట్ జంగిల్‌గా మార్చొద్దు
- వాటర్ మ్యాన్ రాజేంద్రసింగ్



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రసింగ్

తుళ్ళూరు: ప్రజలకు నదులపై హక్కు ఉంటుందని రామన్ మెగసెసె అవార్డు గ్రహీత, జలసంరక్షకుడు రాజేంద్రసింగ్ అన్నారు. రాజధాని నిర్మాణానికి తాము తాము వ్యతిరేకం కాదని చెప్పారు. శనివారం లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, లంక భూములను శనివారం రాజేంద్రసింగ్ బృందం పరిశీలించింది. జరీబు ప్యాకేజీ కావాలని కొందరు రైతులు చెప్పగా, అసలు భూములు ఇవ్వడమే ఇష్టం లేదని మరికొందరు రైతులు బృందానికి తెలిపారు. అనంతరం రాజధాని ప్రాంత రైతు, రైతు కూలీల హక్కుల పరిరక్షణ కన్వీనర్ అనుమోలు గాంధీ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బృందం సభ్యులు మాట్లాడారు. రాజేంద్రసింగ్ మాట్లాడుతూ జల సంరక్షణ చేయాలని సీఆర్‌డీఏ కమిషనర్‌కు చెప్పామన్నారు. కాంక్రీట్ జంగిల్‌గా మార్చవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇటువంటి భూములను మరలా తయారు చేసుకోలేమని చెప్పారు. వరద పారే ప్రాంతంలో స్టార్టప్ ఏరియా ఉండబోతుందని తెలిసిందన్నారు. ఏక్తా పరిషత్ చైర్మన్ రాజగోపాల్ మాట్లాడుతూ నదీ పరిరక్షణ పరిశీలనకు వచ్చిన బృందాన్ని అడ్డంగించటం బాధాకరమన్నారు. భూముల హక్కుల కోసం మేధాపాట్కర్‌తో పాటు తాము ఉద్యమం చేస్తున్నామన్నారు. భూమి వ్యాపారం కోసం కాకుండా.. మనుషుల అవసరాలకు ఉపయోగపడాలన్నారు. అమరావతిలో అహింసకు పెద్దపీట వేయాలని సూచించారు. దళితుల భూములని చులకనగా చూడ కూడదన్నారు. నేచురల్ సిటీ రూపకర్త విక్రంసోనీ మాట్లాడుతూ ఇసుక మైనింగ్ వలన నీటి నిల్వలు తరిగిపోతున్నాయన్నారు. పది మీటర్లు పైగా తవ్వకాలు చేసి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కూడా పంటలు పండించటానికి కారణం ఇసుక నిల్వలతో నీటి లభ్యత ఉండబట్టేనన్నారు. పరిశీలనకు వచ్చిన బృందంపై దాడిని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రీయ స్వాభిమాన్ ఆందోళన్ అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు అధికారంలోకి రాక ముందు ఓ మాట, వచ్చిన తర్వాత ఓ మాట చెబుతున్నాయన్నారు. కొందరు దాడి చేసినందుకు సీఎం క్షమాపణ చెప్పాలన్నారు. లేదంటే దేశావ్యాప్త ఆందోళనలు చేపడతామన్నారు. ఫిషర్‌మెన్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేవు బాబురావు మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి మేధావులు రాజధానికి రావటం జరుగుతుందన్నారు. పేదలు, రైతులకు మంచి జరగాలని వారంతా మద్దతు తెలుపుతున్నట్టే, ఫిషర్‌మెన్‌లకు కూడా మద్దతు పలకాలన్నారు. మత్స్యసంపద అంతరిస్తుండంతో ఉపాధి కోల్పోతున్నామన్నారు. ప్రభుత్వాలు మత్స్యకారులకు అన్యాయం చేస్తున్నాయన్నారు. మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరావు మాట్లాడుతూ ఒండ్రు, ఇసుక పొరలతో కొన్ని వందల సంవత్సరాల నుంచి సహజసిద్ధంగా బంగారం లాంటి భూములు ఏర్పడి, స్వచ్ఛమైన తాగునీరు అందిస్తుంటే కాంక్రీట్ జంగిల్‌గా మార్చటానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాజధానిలో కృష్ణానది పరిశీలన యాత్రకు వచ్చిన మేధావుల బృందాన్ని అడ్డుకున్న విషయంలో టీడీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. రాజధానికి వ్యతిరేకం కాదని చెప్పారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు సీహెచ్ బాబురావు మాట్లాడుతూ రాజధానిలో కార్పొరేట్ దోపిడీ జరుగుతోందన్నారు. ప్రభుత్వ సహకారంతో అన్ని వర్గాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. దీనికి పోలీసులు పరోక్షంగా మద్దతు ఉంటున్నారన్నారు. దీనిని తీవ్రంగా ఖడిస్తున్నామని చెప్పారు. రాజధానిలో కొద్ది మంది పెత్తనం చేయాలని చూస్తున్నారన్నారు. సమావేశంలో పర్యావరణ నిపుణుడు బొల్లిశెట్టి సత్యా, ఫిషర్‌మెన్ నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, ఐకార్డు సంస్థ అధ్యక్షుడు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనాలు దెబ్బ తీసేందుకే..

- వైసీపీ ప్రోద్బలంతో కొందరు రాజధానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు
- రాజేంద్రసింగ్ బృందాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు..
- రాజధాని పరిరక్షణ సమితి సభ్యుల ఆరోపణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుత్ను రాజధాని రైతులు

తుళ్లూరు : రాజధాని రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కొంతమంది పనిచేస్తున్నారని రాజధాని రైతులు మండిపడ్డారు. అందుకు వైసీపీ పార్టీ నాయకుల ప్రోద్బలం ఉందన్నారు. తుళ్లూరులో శనివారం రాజధాని రైతు నాయకులు, పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడారు. రైతు నాయకుడు బెల్లంకొండ నరసింహారావు మట్లాడుతూ కొండవీటి వాగు ముంపుపై రాజేంద్రసింగ్ బృందానికి రాజధాని వ్యతిరేకులు అబద్ధం చెప్పారన్నారు. ఆ విషయం వివరిద్దామని తాము వెళ్ళామన్నారు. అంతేగాని బృందంపై దౌర్జన్యం చేయటానికి కాదని స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్‌కు భూములివ్వని రెండు శాతం మంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. దానికి యాత్ర పేరుతో మేధావులను తీసుకొచ్చి వారిని తప్పుతోవ పట్టిస్తున్నారన్నారు. వడ్డే శోభనాదీశ్వరావు ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు మాట్లాడుతూ రాజధాని వ్యతిరేక శక్తులు రాజేంద్రసింగ్ బృందాన్ని తీసుకొచ్చి వారి ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయిని ఆరోపించారు. రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు దామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల నుంచి ఏమైనా ఇబ్బంది కలిగితే క్షమించాలని బృందాన్ని కోరినట్టు తెలిపారు. వచ్చిన మేధావులు రాజధానికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారన్నారు. సమావేశంలో రాజధాని రైతు నాయకులు ధనేకుల రామారవు, సుబ్బారావు, పోతురాజు శ్రీనివాసరావు, అనుమోలు సత్యనారాణ, జొన్నలగడ్డ రవి, మాదాల పున్నయ్య, కట్టా నరసింహారావు, వడ్లమూడి వెంకటేశ్వరావు, సీతరామయ్య, కారుమంచి నరేంద్ర, ఎంపీపీ పద్మలత పాల్గొన్నారు.

మెట్టకూ పట్టిసీమ నీరు



జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉమా

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

వచ్చే ఏడాది నుంచి మెట్ట ప్రాంతానికి పట్టిసీమ నీరు సరఫరా చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం చైర్‌పర్సన్ గద్దె అనురాధ అధ్యక్షతనజరిగింది. ఈ సమావేశా నికి హాజరైన మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ, మెట్ట ప్రాంతంలో పంటలు కాపాడటానికి రూ.2400 కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి టెండర్లు పిలిచామన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో శంకుస్థాపన చేస్తారన్నారు.

వచ్చే ఏడాది జూలై నాటికి గోదావరి జలాలు జిల్లాలోని మెట్ట ప్రాంతానికి వస్తాయన్నారు. ప్రకాశం బ్యారేజీ ఎగువన ఇబ్రహీం పట్నం వద్ద మరో బ్యారేజీ, అలాగే దిగువన చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తామన్నారు. తద్వారా ఉప్పునీటి ముప్పు నుంచి జిల్లాను కాపాడతామన్నారు. చివరి భూముల రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసు కుంటున్నామ న్నారు. తన ఎదుగుదలకు మొదట్నుంచి సహకరిస్తున్న నందిగామ, జగ్గయ్యపేట ప్రజలను ఆదుకుంటామన్నారు. రూ.1600 కోట్లతో ప్రాజెక్టు నిర్మించి రుణం తీర్చుకుంటానన్నారు.

చివరి భూములకు సాగునీరు పెంచాలని పెడన ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు సమావేశంలో కోరారు. నూజివీడు ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ, నూజివీడు మండలంలో అనేక గ్రామాల్లో రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారన్నారు. ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కోర్టు స్టే వల్ల బీమా పథకం రైతులకు నష్టదాయకం అవుతుందన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఫించన్ల పంపిణీ విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు రావద్దంటూ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగ్గ య్యపేట ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, ఇన్‌చార్జి సీఈవో సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలస్థాయి నుంచి విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలని రాష్ట్ర న్యాయశాఖ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విద్యాశాఖ పై సమీక్షలో ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో ఆట స్థలాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

సాయిల్ హెల్త్ కార్డులు రైతులకు ఎంతో లాభసాటిగా ఉన్నాయని చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా ఆమె మాట్లాడుతూ, సాయిల్ హెల్త్ కార్డులు అందించడంలో జిల్లా దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు.

కొండ చుట్టూ అభివృద్ధి బాట

- రూ.60 కోట్ల వ్యయంతో పనులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఇంద్రకీలాద్రి చుట్టూ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను చేపట్టింది. సుమారు రూ.60 కోట్లతో ఈ పనులు జరుగుతున్నాయి. వీటిలో కొన్ని పనులు దసరా ఉత్సవాల నాటికి సిద్ధమవుతాయని అధికార వర్గాలు తెలిపాయి. జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులపైన అధికారుల స్థాయిలో ఒక షెడ్యూలు ప్రకారం సమీక్ష జరుగుతోంది. మల్లిఖార్జున మహా మండపానికి అనుబంధంగా రెండు పెద్ద లిఫ్ట్‌ల పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. లిఫ్ట్‌లకు రూ.4.27 కోట్లు వ్యయం కానున్నది. మరోవైపు అర్జునవీధి అభివృద్ధి పనులను కూడా ప్రారంభించారు.

ముఖ్యంగా జోన్-1 పరిధిలో అభివృద్ధికి రూ.7.90 కోట్లు కేటాయించారు. కుమ్మరిపాలెంలో తిరుపతి తిరుమల దేవస్థానానికి చెందిన స్థలంలో పార్కింగ్ సౌకర్యం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి రూ.3.70 కోట్లు అంచనా వేశారు. కొండపై ఘాట్ రోడ్డును కూడా జోన్లుగా విభజించారు. ఘాట్ రోడ్డు పొడుగునా జోన్ 4, 5 విభాగాలలో ల్యాండ్‌స్కేప్ చేయడానికి రూ.5 కోట్లు వ్యయం చేస్తున్నారు. ఇంద్రకీలాద్రి వద్ద ఫ్లైఓవర్ పనులు కూడా సాగుతున్నాయి.



నూతనంగా నిర్మిస్తున్న ఘాట్‌రోడ్డు

అమ్మవారి దర్శనానికి కుమ్మరిపాలెం వైపు నుంచి కాలినడకన వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు కుమ్మరిపాలెం నుంచి అర్జునవీధి వరకు రూ1.60 కోట్లతో ఫుట్‌పాత్‌లను నిర్మించ డానికి సిద్ధం చేస్తున్నారు. రూ.35 లక్షల వ్యయంతో ఇంద్రకీలాద్రిపై ఓం టర్నింగ్ వద్ద అప్పర్ వాటర్‌బాడీని ఏర్పాటు చేయనున్నారు. కనకదుర్గ నగర్‌లో త్వరలో షాపింగ్ కాంప్లెక్స్ రానుంది. సుమారు రూ 2.20 కోట్ల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్సును నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు. దేవస్థానంలో పర్మినెంట్‌గా ఒక ప్రసాదాల పోటును నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు. దీనికోసం ఐదు కోట్ల రూపాయలను కేటాయించారు. భవానీ గార్డెన్స్ పేరిట దేవస్థానం ఎంట్రన్స్ వద్ద నుంచి అందమైన పూలమొక్కలను పెంచేందుకు సిద్ధం చేస్తున్నారు. దీనికి రూ.40 లక్షలు కేటాయించారు. శివాలయం ప్రకారం మండప నిర్మాణానికి రూ.మూడు కోట్లు కేటాయించారు. పాతబస్తీలోని సి.వి.రెడ్డి ఛారిటీ స్థలంలో రూ 8 కోట్ల వ్యయంతో డార్మిటరీలు నిర్మాణంలో ఉన్నాయి. సౌండ్ అండ్ లైట్ షోకు రూ.మూడు కోట్లు కేటాయించారు. పోటు బిల్డింగ్ విస్తరణకు రూ.2.25 కోట్లు, కొండపైన వాటర్‌ఫాల్ ఏరియాలో ల్యాండ్ స్కేపింగ్‌కు రూ 1.45 కోట్లు కేటాయించారు. రూ2.50 కోట్ల వ్యయంతో గూడవల్లిలో గోశాలను నిర్మించనున్నారు. మొత్తంగా సుమారు 60 కోట్ల వ్యయంతో పనులు సాగుతున్నాయి.

పోరంకిలో అనుమతి లేని నిర్మాణం కూల్చివేత

ఆంధ్రజ్యోతి, అమరావతి: విజయవాడ శివార్లలో ఉన్న పెనమలూరు మండలం పోరంకిలోని ఒక భవనంలో అనుమతి లేకుండా నిర్మించిన 3వ అంతస్థును సీఆర్డీయే అధికారులు శనివారం నాడు కూల్చి వేయించినట్లు డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ వి.రాముడు తెలిపారు. ఈ తొలగింపు కార్యక్రమంలో తమ సంస్థ జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.ప్రసాదరావు, టీపీవో మురళీగౌడ్, సర్వేయర్లు ఎస్.వెంకటేశ్వర్లు, రుషేఖరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారన్నారు. సీఆర్డీయే పరిధిలో అనధికార లేఅవుట్లలోని ఇళ్లస్థలాలు, అనుమతి లేని అపార్టుమెంట్లు, గ్రూప్ హౌస్‌లలో ఫ్లాట్లను ఎవరూ కొనుగోలు చేయరాదని కోరారు. భవన నిర్మాణ దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే స్వీకరిస్తున్నామే తప్ప నేరుగా తీసుకోవడం లేదన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల ద్వారా నిబంధనల ప్రకారం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించుకోవాలని ప్రజలకు రాముడు సూచించారు.

